ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

అద్భుతమైన మ్యాజిక్‌తో దిబ్బు ఆర్డరించండి!
అమ్మకానికి మ్యాజికల్ గూడ్స్‌కు
సంప్రదించండి:
భారత్ ఆప్టికల్స్
స్టేషన్‌రోడ్, సికింద్రాబాదు-ఫోను: 75913
ఎప్పుడూ ఉపయోగించండి!
nirmal EYE DROPS
మీ కళ్లను కాంతివంతంగాను మరియు
ఆరోగ్యవంతంగాను ఉంచుకోండి
(H. A.)



సూయింగ్ మెషీన్‌లు అన్నింటిలోకి శ్రేష్ఠమైనవి
యెల్డర్
సూయింగ్ మెషిన్
BEST IN ALL SEWING MACHINES
సంప్రదించండి: ఆంధ్ర సూయింగ్ మెషిన్ కంపెనీ
న్యూ బ్రిడ్జి లోపల, హైదరాబాద్, ఫోన్: 44723.

112821

సంపుటి: 13 సంచిక 83 • సికిందరాబాద్ 26—12—1972 మంగళవారం • 6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

మేధావి, రాజనీతిజ్ఞుడు, కర్మయోగి రాజాజీ నిర్యాణం

జాతీయోద్యమనాయకుని మృతికి రాష్ట్రపతి ప్రభృతుల జోహారులు

అధికార లాంఛనాలతో నేడు అంత్యక్రియలు: వారం రోజులు శోకసమయంగా ప్రకటన

మద్రాసు, డిసెంబరు 25 [పి.టి.ఐ; యు.ఎన్.ఐ]

భారత జాతీయోద్యమ మహామహులలో ఒకరైన శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారి ఎనిమిది రోజులు మృత్యువుతో పోరాడి చివరకు నేడు సాయంకాలం 5 గంటల 44 నిముషాలకు తనువు చాలించారు.

94 సంవత్సరాల కర్మయోగి, రాజకీయ దురంధరుడు, సునిశిత మేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి రాజాజీ నిన్న మృత్యుముఖం నుండి తప్పించుకొని బయటపడగలిగారనిపించింది కాని ఇవాల ఉదయం తిరిగి ఊపిరాడని స్థితి ఏర్పడగా ఆక్సిజన్ ఇవ్వవలసి వచ్చింది.

భారత ప్రభుత్వ మాజీ గవర్నర్ జనరల్ రాజాజీ అస్తమయవార్త తెలియడంతోటే వేలాది మంది విషణ్ణహృదయులతో రాజాజీహాలుకు చేరుకొని అక్కడ ప్రభుత్వ లాంఛనాలతో జాతీయపతాకం కప్పి ఉంచిన ఆయన భౌతిక కాయాన్ని సందర్శించుకున్నారు.

అపేక్షితులైన వరకు ఇంటిలో ప్రజల సందర్శనార్థం రాజాజీ భౌతిక కాయాన్ని మోసి తూడబోమని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి రాజాజీకి శ్రద్ధాంజలి ఘటిస్తూ ఆయన భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచారు

రేపు సాయంత్రం 4గంటల వరకు రాజాజీ భౌతిక కాయాన్ని ప్రజల సందర్శనార్థం రాజాజీహాలులో ఉంచుతారు.

తమిళనాడులో వారంరోజులు శోకసమయంగా ప్రకటించారు. రాష్ట్ర పతాకం రేపు సెలవు ప్రకటించినది.

డిసెంబరు 17న ఆస్పత్రిలో చేరిన రాజాజీ పరిస్థితి ఈరోజు అపరాహ్ణం మూడు గంటలప్పుడే వికటించింది

గత శనివారం నాటివలెనే ఈరోజు కూడా అంత్యఘడియలు ఆసన్నమైనట్టు కన్పించగానే మంత్రోచ్చారణ, భజనలు ప్రారంభించారు. శ్రీ రాజగోపాలాచారి కొమారుడు శ్రీ సి ఆర్. నరసింహన్ తమ తండ్రిగారి చెవిలో "కర్ణమంత్రం" ఉచ్చరించారు

సాయంత్రంవేళ 5-44 గంటలకు అంతా అయిపోయిందని తెలియడంతోటే చుట్టూ చేరిన వారంతా దుఃఖం ఆపుకోలేక మొల్లుమన్నారు.

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరణానిధి పతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ కామరాజ్ ఇంకా ఇతరులు గదిలోనుండి కష్టపడుచుకొంటూ బయటకు వచ్చేశారు అనేకమంది తమ ప్రియతమ నాయకుని చూడవచ్చి పరిస్థితి తీవ్రంగా ఉన్నట్టు తలియడంతో రోజంతా ఆస్పత్రిలోనేఉండి పోయారు వచ్చిపోయే జనంతో ఆస్పత్రి 42వ వార్డు కిటకిటలాడి పోయింది

రాష్ట్రపతి శ్రీ వి.వి గిరి తమ పంగుపూర్తు ప్రయాణం వాయిదా వేసుకున్నారు గత మూడు రోజులలో తెలుసుకోవడానికి ఉదయం ఆస్పత్రికి వెళ్లి చూసి వచ్చారు.

ముఖ్యమంత్రి కరుణానిధి ఆయన మంత్రివర్గ సహచరులు రోజంతా అక్కడే ఉన్నారు

తొంబైయోపడిలో ఉన్న రాజాజీ చిరకాల మిత్రుడు, దివిడకజగం నాయకుడు శ్రీ ఇ వి రామస్వామినాయకర్ కూడా ఇవాళ ఉదయం ఆస్పత్రికి వెళ్లిచూసారు.

ఆస్పత్రిలోఉన్నవారిలో కేంద్రమంత్రులు శ్రీ సి. సుబ్రహ్మణ్యం, మోహన కుమారమంగళం, స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ ఎం.ఆర్. మసానీ, శ్రీ మధుమెహతా, మాజీ కేంద్ర మంత్రి శ్రీ టి. టి కృష్ణమాచారి కూడా ఉన్నారు.

మద్రాసులో అమెరికా కాన్సుల్ జనరల్ శ్రీఫెన్ పామర్‌తూడా మధ్యాహ్నం వచ్చి చూసారు.

రాజాజీకి ఇద్దరు కొమారులు: శ్రీ సి ఆర్ కృష్ణస్వామి శ్రీ నరసింహన్; ఇద్దరు కుమార్తెలు- నామగిరి, లక్ష్మి మరో కొమారుడు డాక్టర్ సి ఆర్. రామస్వామి తండ్రిగారి కంటే ముందే కాలధర్మం చెందారు.

శ్రీ కృష్ణస్వామి నిన్న కొంతసేపు ఆస్పత్రిలో ఉన్నారు కాని గుండె జబ్బుతో బాధపడుతూ ఉండడం వల్ల నేడు ఆస్పత్రికి రాలేక ఇంటోనే ఉండిపోయారు.

రాజాజీ చికిత్స పొందుతున్న ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సి. సత్యనారాయణ ఆయన మరణవార్త పత్రికలకూ "మన ప్రియతమ నాయకుడు సాధుపుంగవుడు, యోగి, ఋషిపుంగవుడు, సత్యాన్వేషి, స్వేచ్ఛా స్వాతంత్ర్య ప్రియుడు అత్యంత సామాన్యుడుగా జీవించిన మహాశక్తి నమస్కరించుకు ఈరోజు సాయంత్రం [illegible] కాలంచారు" అన్నారు

7-30 గంటలకు ఆయన భౌతిక కాయాన్ని ఒక వ్యాన్‌లో రాజాజీ హాలుకు

(మిగతా 2వ పేజీలో)

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఎన్నికలలో తీవ్రమైన పోటీ జరిగే అవకాశం

విద్యానగర్ (కలకత్తా) డిసెంబర్ 25 (యు.ఎన్.ఐ)

ఈనెల 27నజరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఎన్నికలకు తీవ్రమైన పోటీఉంటుం[illegible] "పోటీఉన్న లేకున్న అంతా సామరస్య పూర్వకంగానే జరుగుతుంది" అని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకరదయాళ్ శర్మ విలేకరులతో అన్నారు

"అంగీకారం కుదిరితే పోటీ ఉండదు. లేకుంటే ఉంటుంది. మాది ప్రజాస్వామిక పార్టీ, బెంగాల్, మైసూర్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలలో పార్టీ అధ్యక్షుల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి, యు. పి, [illegible] ఎన్నికలు జరిగాయి" అని ఆయన అన్నారు.

కాంగ్రెస్‌లో వీలీకరణ అనంతరం బొంబాయిలో 1969లో జరిగిన మహా

(మిగతా 2వ పేజీలో)

కాకాని హఠాన్మరణం

లక్షలాదిజనసందోహం శద్ధాంజలి: విజయవాడలో అంత్యక్రియలు

విజయవాడ, డిసెంబరు 25 (పి.టి ఐ; యు.ఎన్.ఐ)

'ఉక్కు కాకాని'గా పేరెన్నికగన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం నేటి తెల్లవారుఝామున ఇక్కడ గుండెపోటుతో మరణించారు ఆయన వయసు 73 సంవత్సరాలు.

మంత్రిపదవికి రాజీనామాచేసి గత కొన్ని రోజులుగా ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోసం ఉధృతంగా ప్రచారంచేస్తున్న శ్రీ కాకాని నేటి తెల్లవారుఝామున 2-30గంటలకు తనకు గుండెలో నొప్పిగా ఉన్నదని చెప్పారు.

ఆయనను హుటాహుటిన ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు అయితే అక్కడకు చేరుకున్న 25 నిముషాలకు ఆయన మృతి చెందారు

ముల్కీ నిబంధనల సమస్యపై మరో ఎనిమిది మంత్రులతో కలసి శ్రీ కాకాని తమ మంత్రిపదవికి రాజీనామా చేసిన తెలియం స్వాతంత్ర్యానికు విరిగిన [illegible] వారి రాజీనామాలో ఇంకా ఆమోదించబడలేదు

స్వాతంత్ర్యయోధుడు, పరిపాలనాదక్షుడు, ప్రముఖ కాంగ్రెస్‌వాది అయిన శ్రీ కాకాని వెంకటరత్నం "వీర కాకాని" "ఉక్కు కాకాని" "సర్దార్" అనే పేరుతో గుర్తింపు తెచ్చుకున్నారు ఆయన మృతి రాష్ట్ర ప్రజలను విచారంలో ముంచివేసింది

ఆయన మరణవార్త నిన్న విజయవాడ పౌరులు దిగ్భ్రాంతి చెందారు నిన్నటి ధాన్జలను ధిక్కరించి వేలాది ప్రజలు "ఉక్కు కాకాని, వీర కాకాని" అంటూ నినాదాలుచేస్తూ నేటి ఉదయంనుండి విజయవాడ వీధులలో ఊరేగింపులు జరిపారు.

ఆ తరువాత బందరు రాజ్యబిడ్డనఉన్న అతిథిగృహంలో ఉంచిన ఆయన భౌతిక దేహాన్ని వేలాదిమంది విజయవాడ పౌరులు దర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. చుట్టుపట్ల గ్రామాల నుండి పక్కజిల్లాల నుండి సుమారు అయిదు లక్షలమంది ప్రజలు విజయవాడకు తరలివచ్చి శ్రీ కాకానిభౌతిక కాయాన్ని సందర్శించారు

శ్రీ కాకాని మృతిపట్ల సంతాప సూచకంగా విజయవాడలోను ఇతర ఆంధ్రపట్టణాలతోను హర్తాళ్ జరిగింది

ఊరేగింపు

శ్రీ కాకాని భౌతిక దేహానికి అంత్యక్రియలు జరిపే నిమిత్తం ఊరేగింపు నేటి మధ్యాహ్నం 3 గంటలకు పి రబ్బు పి. మైదానం నుండి బయలుదేరింది

ఆయన భౌతిక కాయాన్ని "జై ఆంధ్ర" పతాకాలు సంజిందాలు నాలుగు వైపుల రెపరెపలాడుతున్న ట్రక్కుపై ఉంచారు శ్రీ కాకాని వెంకటరత్నం కుమారులలో ఒకరైన శ్రీ రామమోహనరావు ట్రక్కు ముందరభాగంలో కూర్చున్నారు శ్రీయుతులు తన్నేటి విశ్వనాథం, పి తిమ్మారెడ్డి ఆయన కిరువైపులా ఆసీను లయ్యారు శ్రీయుతులు కె వి సుబ్బారెడ్డి, [illegible] లచ్చన్న ఆయనకు కూర్చున్నారు

ఊరేగింపు పి రబ్బుండి మైదానంనుండి నాలుగుఫర్లాంగుల దూరంలోఉన్న ఏలూరు రోడు సెంటర్‌కు చేరుకోవడానికి గంటసేపు పట్టింది ఈ సెంటర్‌లోనే నిన్న పోలీసు కాల్పులు జరిగాయి.

ఏలూరురోడు సెంటర్ చుట్టుపట్ల ప్రదేశాలు కాలినడకన ఊరేగింపునకు వెళ్ళారు.

అధికార లాంఛనాల తిరస్కృతి

శ్రీ కాకాని వెంకటరత్నం భౌతికకాయానికి అధికారలాంఛనాలతో అంత్యక్రియలు జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినప్పటికీ, ఆయన సన్నిహితులు, అనుచరులు, పత్రికాసూచనను తిరస్కరించారు

విజయవాడ ప్రధానవీధులలో ఊరేగింపు అనంతరం పురోగతి కృష్ణానదీ తీరాన శ్రీ కాకాని భౌతికదేహానికి అంత్యక్రియలు జరిపారు

చుట్టూ తేరిన జనంలో ప్రజలు "వీర కాకాని జిందాబాద్" అని నినదిస్తూండగా, పండితులు వేదమంత్రాల పఠనం సాగుతుండగా శ్రీ కాకాని కుమారుడు శ్రీ రామ మోహనరావు సాయంత్రం 6-30 గంటలకు చితిపేలిగించారు

అంత్యక్రియలు పూర్తయిన వెంటనే కృష్ణానదిలో ఒడ్డున సంతాపసభ జరిగింది. ప్రజలకు శ్రీ కాకాని చేసిన సేవలకు నివాళులర్పిస్తూ శ్రీయుతులు కె వి సుబ్బారెడ్డి, తన్నేటి విశ్వనాథం, గౌతు లచ్చన్న, పి తిమ్మారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

రాజమండ్రి: శ్రీ కాకానివెంకటరత్నం

(మిగతా 2వ పేజీలో)

ఆంధ్రలో పలుచోట్ల స్టేషన్లపై దాడులు, రైళ్ల అటకాయింపు

కొన్ని సెక్షన్లలో ప్యాసింజర్ రైళ్ళ రద్దు

విజయవాడ, డిసెంబర్ 25 [పి.టి.ఐ]

విజయవాడ డివిజన్‌లో పలుచోట్ల రైళ్ళ అటకాయింపు, దహనకాండ సంఘటనలు జరిగినట్లు రైల్వే అధికారులు నేడు ఒక పత్రికా ప్రకటన జారీచేసారు

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన నిమిత్తం ఆందోళన జరుపుతున్న ప్రజాసమితి అత్యధిక సంఖ్యలో ఆకివీడు రైల్వే స్టేషన్‌పై నేటి మధ్యాహ్నం దాడి జరిపారు క్యాబిన్‌కు నిప్పు పెట్టారు. స్టేషన్ భవనానికి, అప్పుడే వచ్చిన సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలుపెట్టెకూ నిప్పు పెట్టడానికి యత్నించారు టెలిఫోన్‌తీగలు ధ్వంసం చేసారని రైల్వే అధికారులు తమ ప్రకటనలో తెలిపారు

పీటర్‌గేజి సెక్షన్‌లోని నరసరావుపేట రైల్వే స్టేషన్‌పై ఆందోళనకారులు దాడి జరిపి స్టేషన్ మాస్టర్ కార్యాలయంలోని ఫర్నీచర్‌నూ, పర్సనెంట్‌వే ఇన్‌స్పెక్టర్ ఆఫీసు ఫర్నీచర్‌నూ ధ్వంసం చేసారు. రైలుపట్టాలు తొలగించినట్లు కూడా తెలిసింది

రేపల్లెవద్ద ప్యాసింజర్ రైలును ప్రదర్శకులు అటకాయించడంలో చివరకు ఆ రైలును రద్దుచేయవలసివచ్చింది

విజయవాడ-మచిలీపట్టణం సెక్షన్‌లోని గుడివాడ రేపల్లె స్టేషన్‌వద్ద మహిళా ప్రదర్శకులు రైలు పట్టాలపై పెట్టాయించి సుమారు 50 నిమిషాలసేపు ఎక్స్‌ప్రెస్ రైలును నిలివివేసారు

అదేవిధంగా భీమవరంవద్ద 50 నిమిషాలసేపు, పెడనవద్ద గంటసేపు ప్యాసింజర్ రైళ్ళను నిలివివేసారు

ఉండివద్ద "లెవెల్ క్రాసింగ్ గేటు"ను బలవంతంగా [illegible] రోడ్డుపై రాళ్ళు పోగేశారు. [illegible] కలుగజేసారు. గేటుకు [illegible] తగలబెట్టి తీసుకుపోయారు.

గుడివాడ [illegible] స్టేషన్‌వద్ద ఆందోళనకారులు "[illegible]" పతాకాన్ని ఆవిష్కరించారు

ఆ సందర్భంలో [illegible] ఈ క్రింది సెక్షన్లలో ప్యాసింజర్ రైళ్ళనన్నిటినీ రద్దు చేస్తున్నట్టు విజయవాడ డివిజన్ అధికారులు ప్రకటించారు.

గుంటూరు - రేపల్లె, మచిలీపట్టణం - విజయవాడ-గుంటూరు, గుంటూరు- దొనకొండ, గుంటూరు-మాచెర్ల, నిడదవోలు-నర్సాపూర్, గుడివాడ-భీమవరం

మద్రాస్ - కాకినాడ ఎక్స్‌ప్రెస్, మద్రాస్-టూటాసగర్, ఎక్స్‌ప్రెస్‌రైళ్ళను హామూలు మార్గంలో రాక నిడదవోలు-విజయవాడ మెయిన్‌లైన్‌లో నడుపుతారు. మద్రాస్-కాకినాడమధ్య నడవే సర్కార్ ఎక్స్‌ప్రెస్ గుంటూరు స్టేషన్ గుండా నడవదని అధికారులు తెలిపారు

ఆర్.టి.సి. బస్సు దగ్ధం

గుంటూరుజిల్లా పెదారానివద్ద ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర వాదులు నేటి ఉదయం ఆర్ టి.సి బస్సును దగ్ధంచేసారు

కాకాని వెంకటరత్నం భౌతికకాయానికి విజయవాడలో జరిగే అంత్యక్రియలకు హాజరయ్యే నిమిత్తం ఎటిబార్జిలేకుండా తమను వెళ్లనివ్వలసిందిని సుమారు 3వేలమంది ప్రదానంగా విద్యార్థులు, ఎన్.జి.వోలు కోరారని హైదరాబాద్‌కు సమాచారం అందినది. వారిలో కొందరు బస్సులో ఎక్కారు. కొంతదూరం వెళ్ళారు. అంతలో ఆందోళనకారులకు, బస్సు సిబ్బందికి వాగ్వాదం జరిగింది. రెచ్చిపోయిన ఆందోళనకారులు ఆ బస్సుకు నిప్పు పెట్టారు

విజయవాడ కాల్పులపై న్యాయవిచారణకై ప్రజాసమితి విజ్ఞప్తి

హైదరాబాద్ డిసెంబర్ 25

విజయవాడలో నిన్న జరిగిన పోలీసు కాల్పులను ఖండిస్తూ ఈ సంఘటనపై న్యాయవిచారణ జరిపించవలసిందిగా ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ పి. సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు జి ఎస్ రమణవీరాంజనేయులు, శ్రీపతి జి ఈశ్వరీబాయి నేడొక ప్రకటనలో కోరారు

స్వప్రయోజనాలకోసం కొంతమంది సమైక్యతావాదులను ప్రోత్సహిస్తూ ప్రభుత్వం దమనకాండకు పాల్పడినట్టు వారు విమర్శించారు

బద్రిప్రసాద్ ప్రకటన

విజయవాడ హోటళ్ళు కాల్పులనుఖండిస్తూ శ్రీ బద్రిప్రసాద్ పిత్తి నేడొక ప్రకటన చేసారు. కాల్పులలో మృతిచెందినవారి కుటుంబ సభ్యులకు ఆయన సంతాపం వ్యక్తంచేసారు.

తెలంగాణా బంద్ సందర్భంగా నేడు నగరంలో ఊరేగింపు

హైదరాబాద్ డిసెంబర్ 25

పార్లమెంటు ఉభయసభలు ఆమోదించిన ముల్కీ నిబంధనల బిల్లుపట్ల నిరసన సూచకంగా తెలంగాణాఅంతటా 26వతేదీన "బంద్"జరిపాలని తెలంగాణా ప్రజాసమితి ముల్కీనిబంధనల ఆమలు కమిటీ విద్యార్థుల సంఘాలు విడివిడిగాఇచ్చిన పిలుపును పురస్కరించుకొని రేపు తెలంగాణా అంతటా "బంద్" జరగనున్నది.

ఈ బంద్‌ను విజయవంతం చేయాలని వివిధ సంస్థలు, విద్యార్థి నాయకులు, ఇతర నాయకులు విజ్ఞప్తులు చేసారు.

26వ తేదీన తెలంగాణా "బంద్"ను విజయవంతం చేయవలసిందిని తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ బి సత్యనారాయణరెడి నగర ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ మునీర్ జమాల్, కార్యదర్శి శ్రీ హన్స్ కుమార్ జైన్‌లో ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు. ముల్కీ నిబంధనలబిల్లుకు సంప

(మిగతా 4వ పేజీలో)

రాజాజీ అస్తమయం దేశానికి తీరనిలోటు

భారత పాతంత్ర్యపోరాటంలో ప్రముఖ పాత్ర వహించి, ఆ తర్వాత అనేకఉన్నత స్థానాలను అధిరోహించిన రాజనీతికోవిదుడు, దూరదృష్టిగల మహామేధావి రాజాజీ వంటి గొప్పవ్యక్తిని తొంత కాలంలో మనం చూడలేమని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అన్నారు

1916నుండి ఆయనతనకు తెలుసునని మద్రాస్ మంత్రివర్గంలో ఆయనతో కలిసి పనిచేసే మహదవకాశంతనకు లభించినదని శ్రీ గిరి అన్నారు వయోవృద్ధులైనప్పటికీ నిన్న మొన్నటివరకు కూడా ఆయనవెక్కువ జాతీయ, అంతర్జాతీయ సమస్యలపై స్పష్టమైన అభిప్రాయాలను వ్యక్తం చేసేవారు

1937-39 మధ్యకాలంలో మద్రాస్ ప్రధానిగా, కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా, భారత ప్రభుత్వ ప్రథమ గవర్నర్ జనరల్‌గా, చివరకు మద్రాస్ ముఖ్యమంత్రిగా ఆయన రచిన సేవలను మరచిపోలేము

బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన రాజాజీ మృతివల్ల దేశానికి తీరనినష్టం వాటిల్లినదని రాష్ట్రపతి అన్నారు

ప్రధాని సంతాపం

రాజాజీ మృతివల్ల మనం ఒక సాధుపురుషుని, మహావ్యక్తిని కోల్పోయామని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అభిప్రాయపడ్డారు

నవభారత నిర్మాతలలో ఒకరైన రాజాజీ వెక్కు ఉన్నత పదవులను చేపట్టి వాటికివ్వాయిం చేకూర్చారని ఆమెఅన్నారు

స్వరాజ్యంలో ఉన్నప్పటికి రాజాజీ జాతీయ అంతర్జాతీయ సమస్యలపట్ల ఆసక్తిని కనబరచడమే కాకుండా వాటికి పరిష్కార మార్గాలను సూచించేవారని ఆమె పేర్కొన్నారు

రాధాకృష్ణన్

శ్రీ రాజగోపాలాచారి మృతితో "ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయాం"అని మాజీ

(పి/ఆ 2వ పేజీ)

కాకాని మృతికి ప్రధాని ప్రభృతుల సంతాపం

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

శ్రీ కాకాని వెంకటరత్నం ఆకస్మిక మృతిపట్ల ప్రధాని శ్రీమతి ఇందిరా తమ విచారం తెలిపివారు.

"శ్రీ కాకాని హఠాన్మరణంగురించి విని ఎంతో విచారించాను ప్రముఖ స్వాతంత్ర్య యోధులలో ఒకరైన ఆయన కాంగ్రెస్‌వాదిగాను మంత్రిగాను రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలు ఎంతో గౌరవించబడినవి మీకు మీ కుటుంబ సభ్యులకు నా సానుభూతి తెలియజేస్తున్నాను" అని ఆమె శ్రీ కాకాని కుమారుడు శ్రీ రామమోహనరావుకు పంపిన సంతాప సందేశంలో పేర్కొన్నారు

ముఖ్యమంత్రి సంతాపం

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి వి నరసింహారావు శ్రీ కాకాని మృతిపట్ల సంతాపం ప్రకటిస్తూ "రాష్ట్రం ఒక గొప్ప నాయకుడ్ని కోల్పోయాను. శ్రీ కాకాని వెంకటరత్నం కృత విద్యయులలో ఎంతో కాలం ప్రజలకు సేవచేసారు రాష్ట్రంలో అనేక మంది సహచరులు, స్నేహితులు అనుయాయులు ఆయన మృతికి దుఃఖిస్తారు. దుఃఖంలో మునిగి ఉన్న ఆయన కుటుంబానికి నా సానుభూతి తెలియజేస్తున్నాను" అన్నారు.

గవర్నరు

రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం ఆకస్మిక మృతిపట్ల రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖుర్షాయిలాల్ నేడు ఒక సందేశంలో పేర్కొన్నారు. శ్రీ కాకాని వెంకటరత్నం కృత విద్యయులలో ఎంతో కాలం ప్రజలకు సేవచేసారు రాష్ట్రంలో అనేక మంది సహచరులు, స్నేహితులు అనుయాయులు ఆయన మృతికి దుఃఖిస్తారు. దుఃఖంలో మునిగి ఉన్న ఆయన కుటుంబానికి నా సానుభూతి తెలియజేస్తున్నాను" అన్నారు.

నేడు రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాదు డిసెంబర్ 25

రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాని వెంకటరత్నం మృతికి సంతాపసూచకంగా రాష్ట్ర ప్రభుత్వం రేపు (డిసెంబర్ 26) సెలవు ప్రకటించినది

అన్ని ప్రభుత్వ విభాగాలపై పనిచేసే ఉద్యోగులకు నేడు ఆఫీసు పనిచేయరు రేపు కూడా పనికాలాన్ని అవసరం చేసి ఉంచడానికి ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసినది

సుదూర గోళాల నుండి సంకేతాలు?

అలమోగోర్డో, డిసెంబర్ 25 (ఎ పి)

వియన్నాలలోని సుదూర గోళాల నుండి భూమికి సంకేతాలు వస్తుంది వచ్చునని ఎడిప్ అంతర్ గహ సమాజం ఉపాధ్యక్షుడు కెన్నెత్ గాట్లాండ్ నిన్న ఇక్కడ అభిప్రాయం వ్యక్తపరిచారు.

సరిగా ఇప్పుడు నెలకు సుదూర గోళాల నుండి జీవరాసులు మనతో సంబంధాలు నెలకొల్పుకోవాలని ప్రయత్నిస్తుండవచ్చునని ఆయన అన్నారు.

భూగోళాన్ని గురించి తెలుసుకోవడానికి పదమూడువేల సంవత్సరాల క్రితమే ఇతర గోళాల జీవరాసులు ప్రయత్నాలు ప్రారంభించి ఇంకా కొనసాగిస్తున్నారన్న ఒక సిద్ధాంతాన్ని ఈ అంతర్ గహ సమాజంవారు త్రోసిపుచ్చారు చర్చించారు. ప్రముఖ శాస్త్రవేత్తలూ ప్రోమవిజ్ఞాన నిపుణులు ఈ సమాజంలో సభ్యులు

సోవియట్ రోదసీ కార్యక్రమాలను పరిశీలించి, శ్రీ గాట్‌లాండ్ కూడా పనిచేస్తులేనారు

భూమి నుండి ప్రసారమైన సంకేతాలు ఆలస్యంగా భూమికి తిరిగివస్తున్న ఒక చిత్రమైన పరిణామాన్ని గురించి అంతర్ గహ సమాజం కొంత కాలంగా పరిశీలిస్తున్నదని, శ్రీ గాట్లాండ్ అన్నారు ఇలా ఆలస్యంగా తిరిగి వస్తున్న సంకేతాలు ఇతర గోళాలలోని వాటు ఏర్పాటు చేసిన ఒక యంత్రంగుండా పత్రస్థులుగా తిరిగి వస్తుందనిని ఆయన వివరించారు

భూమికి సైన్ 50 కలో మీటర్లనుండి 320 కిలోమీటర్ల ఎత్తు లోపల "అయనాస్పియర్" అనే పొర వ్యాపించి ఉంటుంది భూమి నుండి వసారం చేసేసంకేతాలు నాధారణంగా ఈ మందాన్ని తాకి తిరిగి వచ్చుతాయి కొన్ని సంకేతాలు "అయనాస్పియర్" దాటి అనంత విశ్వంలోకి వెళ్లిపోతాయి సంకేతాలు అయనాస్పియర్ ను దాటి తిరిగిరావు దానికి ఒక సెకండుకంటే తక్కువ వ్యవధి పడుతుంది ఐతే కొన్ని సంకేతాలు

(మిగతా 2వ పేజీలో)

సంతాపాన్ని వ్యక్తంచేసిన ఈపార్టీ తనకు దిగ్భ్రాంతిని, దుఃఖాన్ని కలిగించిందని

ప్రముఖ దేశభక్తుడు, పీడితుల స్వాతంత్ర్యయోధుడు, నమస్కరణీయ పరిపాలకుడు శ్రీ కాకాని మృతి రాష్ట్రానికి తీరని నష్టం అని ఆయన అన్నారు. ఆయన రాష్ట్రానికి చేసిన సేవలు ప్రజలు ఎన్నటికీ విస్మరించరనీ, మంత్రివర్గ సభ్యులలో ఒకరుగా తనకు సన్నిహితుడైన శ్రీ కాకాని

(మిగతా 4వ పేజీలో)

పంచాంగం

మంగళవారం—డిసెంబరు 26

స్వస్తిశ్రీ చాంద్రమాన వరిధావి నామసంవత్సరం మార్గశిర కృష్ణ సప్తమి రాత్రి గం. 8-26 నిం॥ల వరకు తదుపరి అష్టమి. పుష్య ఉదయం గం. 10-16 నిం॥ల వరకు. తర్వాత ఉత్తర వర్జ్యం సాయంత్రం గం. 5-50 నిం॥ల నుండి గం. 7-32 నిం॥ల వరకు.

దినమంతయూ సర్వ సౌభాగ్యముగా శుభము.

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, క్రీడారంగ సంబంధ విషయములకూ, గృహ వసతియందు మార్పులకూ, వ్యాపార సంబంధ విషయములకూ శుభము.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపార సంబంధ విషయములకూ సంగీత వాద్య, చలనచిత్రరంగ సంబంధ విషయములకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్పెక్యులేషన్‌కూ బహిరంగ సభలకూ శుభము

వ్యాపారరంగం:- వెండి బంగారములు, యథాతథముగా నుండును. మానెలు, మానె గింజలు, వ్రతి, జనవరి నాటికి పుంజులు, షేర్లు ధర హెచ్చును

ఆంధ్రభూమి

మంగళవారం, 26 డిసెంబర్ 1972

కాకాని హఠాన్మరణం

దుర్విధి ఏమరుపాటుగా కాకాని వెంకటరత్నం గుండెల్ని ఒక్కపోటు పొడిచి, ప్రాణాలు తీసింది:- హఠాన్మరణానికి గురియై నారాయన:- "అకాల మరణం" అంటే వేరే అర్థంవస్తుంది:- కాని. వేళగాని వేళ ఆయన మరణించడం నిజంగా దారుణం:- అత్యంత చింతాకరం:- వయస్సు చూడబోతే, 73 సంవత్సరాలు:- యౌవన దశ కాదది:- నడిమి వయస్సు అంతకంటేకాదు:- కాని. "శిశిరరుతు శిథిలపత్రం" వలె, అనగా పండుటాకువలె, రాలిపోవలసిన వయస్సు ఎంతమాత్రమూ కాదు:- ఒకానొక రాజకీయోద్యమానికి యితర ప్రముఖులతోపాటు నడుం బిగించి, సారథ్యం వహిస్తున్న సమయంలో, రెప్పపాటున మృత్యువాత పడారు:- కొంతకాలం నుండి ఆయన ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కావాలనే ఉద్యమంలో ఉన్నారు:- ముల్కీ సమస్యపైన మంత్రిపదవికి రాజీనామా ఇచ్చారు:- ప్రస్తుతం ఆంధ్ర, తెలంగాణా, ప్రాంతాలు రెండూ కల్లోలితంగా ఉన్నాయి:- అక్కడా యిక్కడా ఉద్యమాలు నడుస్తున్నాయి:- మొత్తం రాష్ట్రం సంక్షుభితంగా ఉంది:- ఆదివారం నాడు విజయవాడలో ఆందోళనలు చెలరేగి, అల్లర్లు జరిగి, పరిస్థితులు పోలీసు కాల్పులకు దారితీశాయి:- కాల్పులలో ఎందరు మరణించారో, ఎందరు గాయపడ్డారో, యింతవరకూ నికరంగా తెలియదు:- ప్రజలు ఆవేశంతో రెచ్చిపోయారు:- పోలీసులు మనుషుల్ని పిట్టలవలె ఎలా పేల్చేస్తారో దేశ ప్రజలందరికీ తెలుసును:- అలాగే పేల్చేశారు:- ఆదివారంనాడు ఉదయంనుండి యించుమించు అర్ధరాత్రి వరకూ పట్టణమంతా తిరుగుతూ, జనాన్ని శాంతింప చెయ్యడానికి ప్రయత్నించారు కాకాని:- అంత నిర్విరామ శరీర శ్రమకు తట్టుకోగలిగే వయస్సు కాదు:- ఐనా, "ప్రజల మనిషి" కనుక, రంగంలో దూకారు:- పోలీసు కాల్పుల అనంతరం అనువర్తులున్నీ తిరిగి, గాయపడినవారిని పరామర్శించి, మరణించిన నిర్భాగ్యుల కుటుంబాలవారిని ఊరడించడానికి ప్రయత్నించారు కాకాని:- అన్ని మరణాలూ, అంత రక్తపాతం, కళ్ళారా చూసేసరికి మనస్సు వికలమై ఉండాలి:- అలసిపోయిన శరీరం:- సంక్షుభిత మనస్సు:- అవే గుండెపోటుకు దారితీసి ఉండాలి.

ఇవాళ చెలరేగుతున్న ప్రాంతీయ కలహాలూ, ఉద్రేకాలూ, కోపతాపాలూ, అటుంచుదాము:- వాటిని అధిగమించి ఆలోచించవలసిన విషాద సంఘటన కాకాని ఆకస్మిక మరణం:- రాష్ట్రం ఒక నిజమైన ప్రజానాయకుడిని కోల్పోయింది:- ఆయన జీరలేని దేశభక్తుడు:- స్వాతంత్ర్య సమరయోధుడు:- స్వాతంత్ర్యం తరువాత ఖాదీవస్త్రాలూ, గాంధీ టోపీ, కొనుక్కున్న నాయకుడుకాదు:- 1930 నాటినుండీ గాంధీజీ పిలుపునిచ్చిన ఉద్యమాలన్నింటిలోనూ దూకి, బ్రిటిష్‌వారి శిక్షల తడాఖా సంతోషంగా భరించిన త్యాగమూర్తి:- ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుగారు తన సానుభూతి సందేశంలో పేర్కొన్నట్లు, కాకాని గొప్ప పట్టుదలకల నాయకుడు:- పట్టుబడితే అంతే:- దేవుడికి సైతం భయపడేరకం కాదు:- అలాగని ఆయనలో "మొండిపట్టుదలలు" లేవు:- రైతుకుటుంబం నుండి వచ్చిన కాకాని, ప్రజలజీవనస్థితిగతులూ, బాధలూ, సమస్యలూ, అన్నీ సంపూర్ణంగా అర్థం చేసుకోగల్గిన నాయకుడు:- ప్రజలకు ఎల్లప్పుడూ చేరువగా ఉండేవారు:- ఆయన యథార్థవాది, కార్యవాది:- తనకు తోచిన నిజాన్ని నిర్భయంగా ప్రకటించేవారు:- కుండబద్దలు కొట్టినట్లు మాటాడే తత్వం:- ఐతే, భారీ మనస్సు:- భారీ హృదయం:- ఆయనతో ఢీకొనడానికి గట్టి సత్తా కావలసి వచ్చేది:- ఐతే, ఢీకొంటే అలాంటి వ్యక్తితో ఢీకొనడమే ఎంతో నయం:- ఎంచేతంటే, ప్రత్యర్థులతో ఆయన బాహాటంగా సంఘర్షించేవారుగాని, వెనుకచాటుగా వెన్నుపూట పొడవలేదు:- ఉన్నత విద్యావంతులుగా, నాగరికులుగా, సంస్కారులుగా, పేరు ప్రఖ్యాతులు తెచ్చుకొన్న నాజూకు నాయకులే వెన్నుపోటు పొడవగలరు:- అది వాళ్ల ప్రత్యేకకళ:- కాకానివంటి ప్రజానాయకుడికి అలాంటి గజకర్ణ, గోకర్ణ, టక్కుటమారాది దగా విద్యలు తెలియవు:- కడుపులో విషం, గుండెల్లో ద్వేషం. మనస్సులో కల్మషం,- పెదవులపై మాత్రం తేనె, మాటల్లో అభిమానం- ఆ బాపతు నాయకులసంఖ్య తామరతంపరగా పెరుగుతున్న నేటి అభ్యుదయ సమయంలో, కాకాని కొంచెం పాతరకం మనిషి :- అభిమానాన్ని ఆగ్రహాన్ని, దాచుకోవడం ఆయనకు చేతకాలేదు

కాంగ్రెస్‌పార్టీ యంత్రాంగంలో జిల్లా స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోనూ, ఎన్నో పదవుల్ని కాకాని సమర్థవంతంగా నిర్వహించారు:- కృష్ణా జిల్లాబోర్డు ప్రెసిడెంటుగా, పాఠశాలల సంఖ్య పుష్కలంగా పెంచి, విద్యావ్యాప్తికి తోడ్పడ్డారు:- కార్యదక్షతలో ఆయనది చాలా పెద్దచెయ్యి:- ఏదైనా కార్యక్రమం చేపడితే, వందలాది, వేలాది ప్రజల్ని కూడగట్టి, కార్యక్రమాన్ని విజయవంతం చేసేవారు:- అలనాటి జమీన్‌దారీ వ్యవస్థలో రైతుల దుర్భర జీవనాన్ని ఆకళించుకున్న కాకాని, జమీందారీ రైతుల పోరాటానికి చేయూతనిచ్చారు:- ప్రజా జీవనరంగంలో బహుముఖ సేవచేసి, ప్రజల ప్రేమాభిమానాల్ని నిండుగా చూరగొన్న కాకాని వెంకటరత్నం హఠాన్మరణం అత్యంత విషాదకరం:- ఆయన స్మృతికి జోహార్లు.

కాకాని హఠాన్మరణం

(1వ పేజీ తరువాయి)

మృతివల్ల నేడు రాష్ట్రం అంతటా సంతాపం వ్యక్తమైనది. రాజమండ్రి పట్టణంలో జరిగిన హరాళ్‌లో ప్రజలు సల్లబ్యాడ్జీలు ధరించి ఊరేగింపు జరిపారు. తరువాత జరిగిన సమావేశంలో అనేక సంస్థలు రాష్ట్ర విభజనను కోరుతూ తీర్మానించారు.

తెనాలి: శ్రీ కాకాని మృతిపట్ల సంతాప సూచకంగాను విజయవాడలో నిన్న జరిగిన పోలీసుకాల్పులవల్ల నిరసనగాను తెనాలిలో నేడు సల్లజెండాలతో ఊరేగింపు జరిగింది జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో సంతాపసభ జరిగింది.

కర్నూలు: కర్నూలులో నేడు మధ్యాహ్నం జరిగిన పెద్ద బహిరంగ సభలో శ్రీ కాకానికి నివాళులర్పించారు. ఆ సభ గృహాలపై సల్లజెండాలను ఎగురవేసారు షాపులు వ్యాపార సంస్థలను మూసివేసారు.

మచిలీపట్టణం: శ్రీ కాకాని మృతికి సంతాప సూచకంగా మచిలీపట్టణంలో పూర్తి హర్తాళ్ జరిగి పౌరజీవితం స్తంభించింది. శ్రీ కాకాని మృతదేహాన్ని సందర్శించేందుకు వేలాది ప్రజలు విజయవాడకు తరలివెళ్లారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని ఒక సంతాప సభతో తీర్మానించారు.

విశాఖపట్టణం: శ్రీ కాకాని మృతిపట్ల సంతాప సూచకంగా విశాఖపట్టణంలో హర్తాళ్ జరిగింది

ఈ సందర్భంలో జరిగిన ఊరేగింపులో డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, ఎన్ జీవోలు, విద్యార్థులు, వర్తకులు మున్నగు వివిధ వర్గాలుగల వేలాది ప్రజలు పాల్గొన్నారు. ఆ తరువాత మునిసిపల్ స్టేడియంలో జరిగిన సంతాపసభలో శ్రీ కాకానికి శ్రద్ధాంజలి ఘటించారు.

జీవిత సంగ్రహం

శ్రీ కాకాని వెంకటరత్నం కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా ఆకునూరులో 1900 ఆగస్టు 8న జన్మించారు.

1924లో కాకినాడలోజరిగిన కాంగ్రెస్ సభలకు మెంబరు కావటంలో ఆయన రాజకీయ జీవితం ప్రారంభమైంది.

1930లో ఆయన ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని రెండున్నర సంవత్సరాలు కారాగార శిక్ష అనుభవించారు.

1937-40 మధ్య కాలంలో శ్రీ కాకాని పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్‌కమిటి ప్రధాన కార్యదర్శిగా పని చేశారు.

మునగాల, లింగగిరి పరిగణాలలోజరిగిన జమీందారీ రైతుల ఉద్యమంలో ఆయన ప్రముఖ పాత్ర వహించారు.

1942లో "క్విట్ ఇండియా" ఉద్యమంలో పాల్గొని మూడు సంవత్సరాలు నిర్బంధంలో ఉన్నారు.

1946 లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ఆయనను పశ్చిమ కృష్ణాజిల్లా ప్రత్యేక అధికారిగా నియమించింది. ఒక సంవత్సరం తర్వాత ఆయన పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులుగా ఎన్నికైనారు.

1953-58 మధ్య కాలంలో ఆయన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉన్నారు

1949 లో శ్రీ కాకాని కృష్ణాజిల్లాబోర్డు అధ్యక్షుడు గా నియమింపబడటం చాలా ముఖ్యమైన సంఘటన. ఆయన జిల్లాబోర్డు అధ్యక్షుడుగా ఉన్నకాలంలో అనేక పాఠశాలల ప్రారంభానికి కారకులయ్యారు. ఆయన 1953లో ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు.

1955లోనూ 1962లో ఆయన ఉయ్యూరు నియోజకవర్గంనుండి విధాన పరిషత్ ఎన్నికలలో పోటీచేసి విజయవంతులైనారు.

1962-66 మధ్యకాలంలో ఆయన కృష్ణాజిల్లా చెరకు సంఘ సంఘంప్రధాన కార్యదర్శిగా ఉన్నారు 1965-66ల మధ్య ఆయన విజయవాడ సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టరుగా కూడా ఉన్నారు.

1966లో శ్రీ కాకాని రాష్ట్ర కాంగ్రెస్ కమిటి ఎన్నికల కమిటి సభ్యుడుగా ఎన్నికైనారు

1967లో ఏప్రిల్ 2న ఆయన రాష్ట్ర కాంగ్రెస్ కమిటిఅధ్యక్షులుగాఎన్నికైనారు

1968లో గన్నవరం నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికలో విధాన సభ సభ్యుడుగా ఎన్నికైనారు.

1972లో జరిగిన సాధారణ ఎన్నికలలో ఆయన ఉయ్యూరు నియోజక వర్గం నుండి విధాన సభకు ఎన్నికైనారు.

శ్రీ కాకాని బ్రహ్మానందరెడ్డి మంత్రి వర్గంలో వ్యవసాయ మంత్రిగా ఉన్నారు. తర్వాత శ్రీ నరసింహరావు మంత్రివర్గంలో కూడా ఆయన వ్యవసాయ మంత్రిగానే ఉన్నారు.

బాల్యదశ నుండియు సమాజం కోసం పోరటం సాగించే శ్రీ కాకాని పురాతన కాంగ్రెస్ వ్యవస్థపై ఎంతో విశ్వాసం గల ప్రముఖ కాంగ్రెస్‌వాది. "సర్దార్ కాకాని" అని, "ఉక్కుకాకాని" అని ప్రసిద్ధిపొందారు

ముల్కీ సమస్యపై రాజీనామా చేసిన తొమ్మండుగురు ఆంధ్రప్రాంత మంత్రులలో శ్రీ కాకాని కూడా ఒకరు.

గత కొద్ది రోజులుగా శ్రీ కాకాని ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రానికై తీవ్రంగా ఉద్యమం సాగిస్తున్నారు

కాకాని అభీష్టాన్ని సఫలంచేయాలని ఎస్. బి. గిరి సూచన

హైదరాబాద్, డిసెంబర్ 25

శ్రీ కాకాని వెంకటరత్నం 1947 సంవత్సరంలో జయంతి అనే సరిహద్దుగ్రామంలో గెరిల్లా శిబిరాన్ని నిర్వహించినప్పటినుండి ఆయన తనకు తెలుసుననీ, నిజాంకు వ్యతిరేకంగా గెరిల్లా సంస్థను బలపరచడానికి శ్రీ కాకాని అనేకవిధాల సహాయంచేశారని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్ బి గిరి నేడిక్కడ పత్రికా ప్రకటనలో చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడిన తరుణంలో శ్రీ కాకాని మృతిచెందారు. ఆంధ్రప్రాంతం ప్రజల ప్రజాస్వామిక అభీష్టాలకు అనుగుణంగా రాజీనామాచేసిన మంత్రులలో శ్రీ కాకాని ఒకరు. ఆంధ్రప్రదేశ్‌ను రెండు రాష్ట్రాలుగా విభజించాలని కోరుతూ శ్రీ కాకాని చేపట్టిన ఉద్యమాన్ని ఇతరులు విజయవంతంగాకొనసాగిస్తారని ఆశిస్తున్నానుఅని శ్రీ గిరి తమ ప్రకటనలో చెప్పారు

తుదిక్షణంవరకూ ప్రత్యేక రాష్ట్రానికై పోరాడిన ధీశాలి

కాకానికి ప్రజాసమితి అధ్యక్షుని జోహార్లు

హైదరాబాద్, డిసెంబర్ 25

కాకాని వెంకటరత్నం చివరినిమిషం వరకు ప్రజలకొరకు, ప్రత్యేకరాష్ట్రం కొరకు అవిశ్రాంతంగాపోరాడినధీశాలి అని ఆయన హఠాన్మరణం తమకు దిగ్భ్రాంతిని కలిగించినదని తెలంగాణ ప్రజాసమితి అధ్యక్షులు బి. సత్యనారాయణరెడ్డి నేడు ఒక ప్రకటనలోతమ సానుభూతిని వ్యక్తం చేశారు. శ్రీ సత్యనారాయణరెడ్డి కుటుంబానికి తమ సానుభూతిని తెలియచేశారు.

శ్రీ సత్యనారాయణరెడ్డి నిన్న విజయవాడలో జరిగిన పోలీస్ కాల్పులనుతీవ్రంగా ఖండించారు. ఈ కాల్పులపై తక్షణమే న్యాయవిచారణ జరిపించాలని ఆయన కోరారు. ఈ కాల్పులలో మరణించినవారి కుటుంబాలకు ఆయన తమ సానుభూతిని తెలియజేశారు

కాకాని వెంకటరత్నం హఠాన్మృతికి నగర ప్రజాసమితినాయకులు మునీర్ జమాల్, హన్స్‌కుమార్ జైస్వాల్, సంతాపాన్ని వ్యక్తంచేశారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించనిదే కాకాని ఆత్మశాంతింపదని వారు పేర్కొన్నారు.

హైదరాబాద్‌జిల్లా హయాత్‌నగర్‌బ్లాక్ ప్రజాసమితి నాయకుడు అనంతయ్యగుప్త కాకాని వెంకటరత్నం మృతికి తమ సంతాపాన్ని తెలియచేశారు.

రాజాజీకి జోహార్లు

(1వ పేజీ తరువాయి)

రాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్నారు.

రాజాజీ మరణవార్త తమకు ఎంతో బాధ కల్గించినదని ఆయన ఒక సందేశంలో పేర్కొన్నారు.

"రాజాజీలేని భారతదేశాన్ని, మద్రాసు నగరాన్ని ఊహించుకోవడం కష్టం. ఎన్నో విధాలుగా ఆయన దేశానికి ఎనలేని సేవ చేసారు" అని శ్రీ రాధాకృష్ణన్ అన్నారు.

పి. వి. నరసింహారావు

"దేశంలోని మహాపురుషులలో శ్రీరాజాజీ ఒకరు రాజనీతిజ్ఞుడు, వేదాంతి, మేధావి, పండితుడు అయిన ఆయన మృతితో దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయింది "అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావు తన సంతాప సందేశంలో అన్నారు.

కామరాజ్

"గాంధీజీ తరువాత మన్నీ అంతటి నాయకుడు శ్రీ రాజగోపాలాచారి ఒక్కరే నని" ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ కామరాజ్ అన్నారు.

జి. ఎస్. పాఠక్ సంతాపం

రాజాజీ మృతికి ఉపరాష్ట్రపతి శ్రీ జి ఎస్ పాఠక్ సంతాపం వ్యక్తంచేస్తూ, ఆయన దూరదృష్టిగల రాజనీతిజ్ఞుడని అభివర్ణించారు.

రాజాజీ గొప్పదేశభక్తుడు, మహామేధావి, బహుముఖ ప్రజ్ఞావంతుడైన రచయితగా ఆయన వర్ణించారు

సిద్ధార్థ శంకరరే

శ్రీ రాజగోపాలాచారి స్వంతవ్యక్తిత్వం విశ్లేషణాత్మకమైన ఆలోచనశక్తిగలవారని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకరరే నేడొక సంతాప సందేశంలో పేర్కొన్నారు.

ఖందూభాయ్‌దేశాయ్

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖందూభాయ్‌దేశాయి, రాజాజీ మృతికి సంతాపం వ్యక్తంచేస్తూ, ఆయన గొప్ప దేశభక్తుడు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, పేరెన్నికగన్న న్యాయవాది, సమర్థుడైన పరిపాలకుడు, మహాపండితుడు, రచయితగా అభివర్ణించారు రాజాజీమృతివల్ల దేశానికి తీరని నష్టంవాటిల్లినదని ఆయన అన్నారు

టి. అంజయ్య

రాజాజీమృతివల్ల మనం అనుభవశాలియైన రాజనీతితోపాటు న్ని కోల్పోయామని ఆంధ్రప్రదేశ్ కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య అన్నారు.

వాయగ్రీవాచారి

మహాత్మాగాంధి సమకాలికుడైన రాజగోపాలాచారి మృతివల్ల దేశం గొప్ప స్వాతంత్ర్యయోధున్ని కోల్పోయినదని పంచాయతీరాజ్ శాఖమంత్రి శ్రీ టి. వాయగ్రీవాచారి అన్నారు

విదతల రంగారెడ్డి

భారత రాజకీయాలలో అగ్రగణ్యుడైన రాజాజీకాలానికి ఎదురీదారని అసెంబ్లీ స్పీకర్ శ్రీ విదతల రంగారెడ్డి పేర్కొన్నారు. రాజాజీ రచనలు, ఉపన్యాసాలు ప్రజలను సదా ఉత్తేజపరచగలవని ఆయన అన్నారు.

కె. కె. షా

రాజాజీ పాండిత్యం, రాజనీతి మిళితమైన వ్యక్తి, ప్రజలపట్ల వారి సమస్యల పట్ల ఆయనకు అపారమైన సానుభూతి ఉండేదని తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా అన్నారు

ఎం. ఆర్. మసాని

"చుట్టూరా దట్టంగా వ్యాపించిన అంధకారాన్ని పారద్రోలిన అఖండ జ్యోతి ఆరిపోయింది. ఇక లీకటిమేఘాలు మరింత గట్టిగా కమ్ముకు పోతా"యని సంతాప వార్త మాజీ అధ్యక్షుడు శ్రీ ఎం ఆర్ మసానీ శ్రీ రాజగోపాలాచారి మృతికి సంతాపం వ్యక్తంచేస్తూ అన్నారు

శంకరదయాళ్ శర్మ

మన పాచీన సంపదయానికి ప్రతీకగా నిలిచిన రాజాజీ నిండు జీవితాన్ని అనుభవించాని కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకరదయాళ్ శర్మ అన్నారు, ఆయన మృతివల్ల మనం మహామేధావిని కోల్పోయామని శ్రీ శర్మ అన్నారు,

నిజలింగప్ప

రాజాజీ మహోన్నతమైన ఆదర్శాలుగల వ్యక్తి అని ప్రతిపక్ష కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ ఎస్ నిజలింగప్ప పేర్కొన్నారు

ఎస్. కె. పాటిల్

రాజాజీమృతివల్ల మనదేశం స్వాతంత్ర్య సమర రథసారథుల్లో ఒకరిని కోల్పోయినదని ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎస్. కె. పాటిల్ అన్నారు

దేవరాజ్ ఉర్సు

నమ్మిన సిద్ధాంతాల ప్రచారానికి, ఆచరణకు వెనుకాడని ధీశాలిని మనంకోల్పోయామని రాజాజీమృతికి సంతాపం వ్యక్తం చేస్తూ మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్స్ అభిప్రాయపడారు

రామస్వామి నాయకర్

రాజాజీ ఉన్నతాదర్శాలకోసం జీవితాంతం కృషి సల్పారని ప్రముఖనాస్తికోద్యమ నాయకుడు శ్రీ ఇ వి రామస్వామి నాయకర్ పేర్కొన్నారు

అంథోని

రాజగోపాలాచారి విశిష్టతగల నాయకుడు, రాజనీతి కోవిదుడని కేరళ, ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ కె. అంథోని అభివర్ణించారు

రంగనాథ్

రాజాజీ తన ఆలోచనలను నిర్భీతిగా ఆచరణలోపెట్టిన ఉన్నత దైర్యశాలి అని మైసూర్ కాంగ్రెస్‌కమిటి అధ్యక్షుడు శ్రీ కె హెచ్ రంగనాథ్ అన్నారు.

బ్రతికినకు స్వల్ప అస్వస్థత

రాజమండ్రి, డిసెంబర్ 25 (పి. టి. ఐ)

ముల్కీ నిబంధనల సమస్యపై రాజీనామా చేసిన తొలి ఆంధ్ర మంత్రి బతికిన సుబ్బారావు నిన్న అకస్మాత్తుగా అస్వస్థులు కావడంతో నేటి ఉదయం కాకినాడ ఆసుపత్రిలో చేర్చారు

ఆయనకు రక్తపుపోటు ఉన్నదనీ గత సాయంత్రానికల్లా ఆయన ఆరోగ్యం మెరుగైనదనీ డాక్టర్ జి. గోపాలకృష్ణ తెలిపారు.

పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని శ్రీ సుబ్బారావుకు సలహా ఇచ్చారు.

నికరాగువా రాజధానినుండి ప్రజల వలస

మానాగువా, డిసెంబర్ 25 (ఎ పి)

భూకంపంవల్ల మూడు వంతులకు పైగా ధ్వంసమైన నికరాగువా రాజధాని మానాగువా నగరాన్ని ఖాళీచేసి ప్రజలు వలస పోతున్నారు ఇంకా మిగిలిఉన్న భవనాలు సురక్షితంగా లేవని భావించినందున, నగరాన్ని పూర్తిగా ఖాళీచేయాలని ప్రభుత్వం ఆదేశించినది

నగరంలో స్వల్పంగా భూకంపనాలు ఇంకా సంభవిస్తున్నాయి

విదేశాలనుండి సహాయక బృందాలు, సరఫరాలు నికరాగువా చేరాయి.

కాంగ్రెస్ సభాసమితిలో తిరిగి అగ్నిప్రమాదం

కలకత్తా, డిసెంబర్ 25 (యు.ఎన్ ఐ)

ఇక్కడి కాంగ్రెస్ మహాసభలు జరుగబోతున్న విధాన్‌నగర్‌లో ఒక ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్‌లో నేటి మధ్యాహ్నం అగ్నిప్రమాదంవల్ల విద్యుచ్ఛక్తి తీగెలు ఇతర పరికరాలు కాలిపోయాయి షార్ట్‌సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం సంభవించినట్టు చెబుతున్నారు. అగ్నిమాపకదళంవచ్చి మంటలను ఆర్పివేశారు విధాన్‌నగర్‌లో నిన్న అగ్నిప్రమాదం సంభవించినది.

గోళాలనుండి సంకేతాలు

(1వ పేజీ తరువాయి

మూడునుండి 15సెకండ్లతర్వాతతుమికి తిరిగి రావడాన్ని శాస్త్రజ్ఞులు గమనించారు భూమినుండి ప్రసారమైన సంకేతాలను ఒక క్రమమైన పద్ధతిలో మారుచేసి తిప్పిపంపడానికి రోదసీలో ఎక్కడో ఒకచోట బహుశా చంద్రుని కక్ష్య సమీపంలో ఒకఏర్పాటుచేసి ఉంటారనీ ఈఏర్పాటు చేసిన ఇతర గోళాలలోనివారు ఇప్పుడు ఉండకపోవచ్చుననీ శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

ఇలా తిరిగివచ్చే సంకేతాల ప్రతిధ్వనులు ఒక క్రమపద్ధతిలో ఉంటున్నాయనీ, అవి మనకు అర్థం కానప్పటికీ, ఒక క్రమపద్ధతిలో ఉండటాన్నిబట్టి, ఇతర గోళాలవారు మనం గమనించడం కోసం చేసిన ఏర్పాటువల్ల ఇవివసుందవచ్చునని గ్లాస్కో విశ్వవిద్యాలయం శాస్త్రజ్ఞుడు రంకన్ లుసాన్ అన్నారు. గ్రహాలు, నక్షత్రాల స్థితిని బట్టి ఇలా సంకేతాలు రావడం ప్రిస్టుహార్వాం, 11 వేల సంవత్సరాలకాలానికి పారంభమై ఉండవచ్చునని ఆయన అభిప్రాయం వ్యక్తం చేసారు ఇతర గోళాలలో తమ పూర్వీకులు చేసిన ఏర్పాటను ఈ వాటివారు కొనసాగిస్తుండవచ్చు. వతిరిస్తులుగా వస్తున్న సంకేతాలు టెలిగ్రాఫ్‌వారు ఉపయోగించే మోర్స్‌కోడ్ పద్ధతిలో ఉంటున్నాయి భూమిపై మేధస్సు కలిగిన జీవరాసులు ఉనికిని తనగొనడానికి ఇతర గోళాం జీవరాసులు సృష్టించిన ఏర్పాటు కొన్ని శతాబ్దాల కాలం రోదసిలో పయనించి భూమి సమీపానికివచ్చి ఉండవచ్చునని అనుకొంటున్నారు.

వెస్టిండీస్ క్రికెట్ టెస్టులో ఇంగ్లాండ్ విజయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (పి టి ఐ; యు పి ఐ)

భారతదేశంతో మొదటి క్రికెట్ టెస్ట్‌ను ఇంగ్లాండ్ జట్టు గెల్చుకున్న

నిన్న సాయంత్రం ఆట ముగిసే సమయానికి తన రెండవ ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసిన ఇంగ్లాండుజట్టు కెప్టెన్ నేడు ఆట ఆఖరు రోజున లంచ్ విరామసమయం తర్వాత కొద్దిసేపటికి నాలుగు వికెట్ల నష్టాన్నిః 208 పరుగులుచేసి విజయం సాధించింది

ఇంగ్లాండ్ జట్టు లెఫ్ట్ ఆర్మ్ 70 పరుగులు చేసి అవుట్ కాలేదు. మరో ఆటగాడు గ్రిగ్ 40 పరుగులుచేసి అవుట్ కాలేదు

నేటి ఉదయం ఆట పునః ప్రారంభం కాగానే ఇంగ్లాండుజట్టు బారీవుడ్ వికెట్‌ను కోల్పోయింది అతడిని బేడి 45 పరుగులకు అవుట్‌చేసాడు. అయితే 'ఫిఫ్' బౌలర్లకు దోహదం చేయనందున భారత జట్టు ఆ తరువాత ఒక్క వికెట్టుకూడా సాధించకలాకపోయింది

ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్ లో అద్భుతంగా బౌల్‌చేసి 80 పరుగులకు 8 వికెట్లు సాధించిన చంద్రశేఖర్ నిన్న నేడు సరిగా బౌల్ చేయలేకపోవడం, భారతజట్టు ఫీల్డింగ్ లోపభూయిష్టంగా ఉండటంకూడా మనజట్టు పరాజయానికి కారణాలు

ఒక్కబేడి మాత్రం అద్భుతంగా బౌల్ చేసి 50 పరుగులకు 3 వికెట్లు సంపాదించాడు

స్కోరు వివరాలు:

ఇండియా మొదటి ఇన్నింగ్స్: 173
ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్: 200
ఇండియా రెండవ ఇన్నింగ్స్: 233
ఇంగ్లాండ్ రెండవ ఇన్నింగ్స్: 4 వికెట్లకు 208

రెండవ టెస్టుకు భారతజట్టు

కలకత్తాలో జరిగే రెండవ టెస్టులో పాల్గొనే భారతజట్టుకు ఈక్రింది 15మందిని ఎంపిక చేసారు. వీరిలోనుండి 12మందిని తరువాత ఎంపిక చేస్తారు.

అజిత్ వడేకర్ (కెప్టెన్) ఎస్. అబిద్ అలీ, బి.ఎస్ బేడి, బి.ఎస్. చంద్రశేఖర్, చేతన్ చౌహాన్, ఎస్ ఎం గవాస్కర్ ఆర్ డి. పార్కర్, జి ఆర్ విశ్వనాథ్ డి ఎన్. నరేశాయి, ఎఫ్ ఎం ఇంజనీర్ (వికెట్ కీపర్) ఇ డి. సోల్కర్, ఎస్ వెంకటరామన్, ఇ. ఎ. ఎస్. ప్రసన్న పి. కృష్ణమూర్తి (వికెట్ కీపర్) ఎన్ ఎ దురాని.

మొదటి టెస్టుకోసం ఎంపిక చేసిన 14 మందిలోను అశోక్‌మన్‌కడను తొలగించి అతని స్థానే రాజస్థాన్‌కు చెందిన సలీం దురానీని ఎంపిక చేసారు.

రాజాజీ నిర్యాణం

(1వ పేజీ తరువాయి)

కానివచ్చారు. ముందు నాలుగు మోటారు సైకిళ్లు నడుస్తుండగా వెనుక వ్యాను ఆ వెనుక అనేక మోటార్లు చాలా మెల్లగా కిలోమీటర్‌దూరం ఒక ఊరేగింపు రూపంలో నడిచాయి రేపు సాయంకాలం దాకా మహానాయకుని భౌతికకాయం అంతిమ దర్శనం కోసం ఉంచుతారు. రేపు సాయంకాలం ట్రిప్లికేన్‌లోని కృష్ణపంచేట స్మశాన వాటికలో అంత్యక్రియలు జరుగుతాయి.

జాతీయ పతాకం చుట్టిన రాజాజీ భౌతికకాయాన్ని బ్రిగేడియర్ జింద్ ఆయన సహాయకులిద్దరు వ్యానులో నుండి దింపి హాలు వరండాలో ఏర్పాటైన వేదికపై ఉంచారు.

వేదికకు నాలుగువైపులా అధోముఖం చేసిన తుపాకులు పట్టుకొని సాయుధ సైనికులు కాపలా నిలిచారు

ముఖ్యమంత్రి సర్వీసులు, పోలీసు పక్షాన రాజాజీ భౌతికకాయంపై పుష్పాలు సమర్పించారు.

జీవిత సంగ్రహం

శ్రీచక్రవర్తి రాజగోపాలాచారి 1878లో సేలంజిల్లాలో హోసూరు సమీపగ్రామంలో డిసెంబరు 8న జన్మించారు బెంగుళూరు

వియత్నామ్ శాంతి చర్చలకు ఇప్పట్లో అవకాశం లేనట్లే

న్యూయార్క్, డిసెంబర్ 25 (యు.పి.ఐ., పి.టి.ఐ)

వియత్నామ్‌లో సత్వరంగా శాంతి ఏర్పడే అవకాశాలు [illegible] లేదని ఇక్కడి రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడ్డారు.

శాంతి సంప్రదింపుల సమీపభవిష్యత్తులో తిరిగి ప్రారంభమయ్యే అవకాశం లేనప్పటికీ పరిశీలకుల అభిప్రాయం

అమెరికా వైమానిక దళం ఫాంటమ్ రకపు విమానాలను వియత్నామ్ లక్ష్యాలపై జరుపుతున్న దాడులలో సంభవిస్తున్న నష్టం గురించిన వివరాలను ఇక్కడ వాషింగ్టన్‌లోని, అక్కడ సైగాన్‌లోని అమెరికన్ సైనిక ప్రధాన కార్యాలయం లోను రహస్యంగా కాపాడుతూ సమాచారాన్ని బయటకు పొక్కనివ్వడం లేదు.

యుద్ధవిరమణ ఉల్లంఘనలు

సైగాన్:- కిస్సింజర్ పండుగ దృష్ట్యా తాత్కాలికంగా దాడుల విరమణకు ప్రెసిడెంట్ నిక్సన్ ఉత్తర్వుచేసిన ఫలితంగా అమెరికన్ యుద్ధవిమానాల పైలట్లకు నేడు విశ్రాంతిలభించినదిఅయినదిదాడులవిరమణ కాలంలో కూడా ప్రాణనష్టం సంభవించినట్టు దక్షిణవియత్నామ్ ప్రకటించినది

కాల్పుల విరమణను వియత్కాంగ్ దళాలు, ఉత్తరవియత్నామ్ సైనికులు 39 సందర్భాలలో ఉల్లంఘించారని దక్షిణ వియత్నామ్ సైనిక కార్యాలయం ఆరోపించినది. ఈ సంఘటనలలో దక్షిణ వియత్నామ్ వైపున 15మంది మరణించారని సైనిక కార్యాలయం పేర్కొన్నది

కిస్సింజర్ దృష్ట్యా దాడుల విరమణ ఒప్పందం మామూలుగా ఎర్రందనిలోవాన్ చాలోటియా రంగాలలో కూడా రక్షణ పాటించ ఏర్పడుట లేదని ఆ ప్రకటనలో చెప్పారు.

మిత్రుడిని కాపాడే యత్నంలో కానిస్టేబుల్ మృతి

హైదరాబాద్, డిసెంబర్ 24 (యు.ఎన్.ఐ)

ఉత్తర హైదరాబాద్‌లోని కుర్లా వద్ద రైలుకింద పడి తనిపోవడానికి యత్నిస్తున్న మిత్రుడిని కాపాడాలని యత్నించిన రైల్వే కానిస్టేబుల్ తన ప్రాణాలు కోల్పోయారు

సహచరుడు కె. కాసర్ రైలు వస్తుండగా పట్టాల కడ్డం పడడం చూసి,అతడిని వెనుకకు లాగడానికి డి. కె. బదాదే తానూ ముందుకుదూకాడు ఇద్దరూ రైలు క్రింద పడి తనిపోయారు.

రామన్నపేట ఎన్.జి.వోల నిరసన

రామన్నపేట, డిసెంబర్ 25

నల్లగొండజిల్లా రామన్నపేటతాలూక్కా పట్టణములో ప్రధాని పంచసూత్రపథకానికి నిరసనగా గత గురువు కవాలు రెండు హాజులుగెజిటెడ్ నాన్‌గెజిటెడ్ నాలుగవ తరగతి ఉద్యోగులు ఎమలము కార్యాలయానికు హాజరుకాలేదు.

ప్రధాని పథకానికి వికారాబాద్ శాసన సభ్యుని వ్యతిరేకత

వికారాబాద్, డిసెంబర్ 25

వికారాబాద్ శాసన సభ్యుడు శ్రీ వి.బి తిర్మలయ్య ఒక పత్రికా ప్రకటనలో ప్రధాని పంచసూత్ర పథకాన్ని వ్యతిరేకించారు సమైక్య ఆంధ్రప్రదేశ్‌లోముల్కీ నిబంధనల అమలు సాధ్యం కాదు గనుక రాష్ట్ర విభజననే నేటి పరిస్థితికి ఏకైక మార్గమని ప్రకటించారు ఇతర శాసన సభ్యులు, ఎం.ఎల్.సీలు అందరూ ప్రత్యేక రాష్ట్ర సాధనకు కృషి చేయాలనిఅన్నారు

రాష్ట్ర విభజన తప్పదని బత్తిన సుబ్బారావు ప్రకటన

రాజమండ్రి, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల ప్రజలు ఉభయులూ ప్రత్యేక రాష్ట్రాలను కోరుతున్నందువల రాష్ట్ర విభజన తప్పదని సహకార మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు మొన్న ఇక్కడ ఒక సభలో అన్నారు

స్నేహితులు గానీ దిగిపోవడం ఉభయ ప్రాంతాలకు శ్రేయస్కరమని ఆయన ఉద్ఘాటించారు.

కోరుకొంట రాజనగరం పంచాయతీ సమితులకు చెందిన సభ్యుల సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ సుబ్బారావు పై విధంగా అన్నారు.

రైతులు, వ్యవసాయకార్మికులు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని బలపరచాలనీ, అహింసాయుత విధానాలద్వారా ఉద్యమం సాగించాలని ఆయన కోరారు.

జీతాలను పెంచాలని ఉస్మాన్‌గంజ్ గుమస్తాల అభ్యర్థన

హైదరాబాద్, డిసెంబర్ 25

ఉస్మాన్‌గంజ్ గుమస్తాసంఘంసభ్యులు ఈ నెల 23వ తేదీన సంఘాధ్యక్షుడు శ్రీ పి. వాసుదేవ్ అధ్యక్షతన సమావేశమయ్యారు.

పాడుక వస్తువుల ధరలు పెరిగిన దృష్ట్యా కరువు భత్యాన్ని ఇచ్చి జీతాలను పెంచాలని యాజమాన్యవర్గాన్ని కోరుతూ సమావేశంలో ఒక తీర్మానంఆమోదించారు.

యాజమాన్యం దీనికి అనుకూలించని పక్షంలో శాంతియుత పద్ధతుల ద్వారా ఆందోళన సాగించడానికిసభ్యులు నిర్ణయం గైకొన్నారు.

విజయవాడ కాల్పుల్లో ఒక్కరే మరణించినట్టు అధికార ప్రకటన

మేజిస్ట్రేటు దర్యాప్తునకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వు

విజయవాడ, డిసెంబర్ 25 (పి.టి.ఐ.)

ఇక్కడి నిన్నటి పోలీసు కాల్పులలో ఒక వ్యక్తి మరణించారని, మరి ముగ్గురు గాయపడ్డారని నేడు అధికారికం ప్రకటించారు

కాల్పులకు ముందు పోలీసులు జరిపిన లాఠీచార్జిలో 30 మంది గాయపడ్డారని కృష్ణా జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ శ్రీ రామ్ కుమార్ విలేకరులతో చెప్పారు

రాళ్ళు,సోడాబుడ్డి రువ్విన సంఘటనలో ప్రత్యేక డ్యూటీపై ఇక్కడ ఉన్న గుడివాడ ఆర్.డి.ఓ శ్రీ హనుమంతరావుకు పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ ఎ. ఆర్ మురళీధర్‌కు ఇద్దరు సబ్‌ఇన్‌స్పెక్టర్లకు, 84 మంది కానిస్టేబుళ్ళకు గాయాలు తగిలాయని అయన తెలిపారు

చెదరిపోవలసిందిగా జనసమూహానికి పెక్కుసార్లు హెచ్చరికచేసిన మీదట బాష్పవాయు ప్రయోగం లాఠీఛార్జి, కాల్పులు జరిపారని సూపరింటెండెంటు చెప్పారు

కాల్పులపై ఖండన

హైదరాబాద్:- విజయవాడలో నిన్న పోలీసులు కాల్పులు జరిపిన సంఘటనను జనసంఘ్ గర్హించినది పోలీసులు వివేకవంతంగా వ్యవహరించి ఉండి పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలుకల ఇరు వరాల ప్రజలు తారస పడడానికి అనుమతించడం ద్వారా విక్షుభ పరిస్థితిని నివారించి పదిర్యకులపై కాల్పులు జరపడం అత్యంత విచారకరమని జనసంఘ ఒక పత్రికా ప్రకటనలో చెప్పినది

గ్రామీణ ప్రాంతాలలో ఉపాధికల్పనకు పరిశ్రమల ఏర్పాటు

కేంద్ర మంత్రి షిండే సూచన

హుబ్లీ, డిసెంబర్ 25 (యు.ఎన్.ఐ)

గ్రామీణ ప్రాంతాలలో "ప్రమాదకరమైన పరిస్థితి"కి దారితీసిన నిరుద్యోగసమస్యను పరిష్కరించడానికి ఇతోధికంగా పరిశ్రమలు నెలకొల్పడం అవసరమని కేంద్ర వ్యవసాయశాఖ సహాయ మంత్రి ఎ.పి షిండే చెప్పారు.

"తగువిధంగా ఉద్యోగావకాశాలు లేకపోవడం సమంగా జాతీయసంపదపంపిణీకి పరిమితులు ఉండడంవల్లగ్రామీణ ప్రాంతాలలో "ప్రమాదకరమైన పరిస్థితి" నెలకొన్నదని ఇక్కడకు సమీపంలో లెక్కిల్లైల్ మిలుచు శంకుస్థాపన చేస్తూ నేడు అయన అన్నారు.

దర్యాప్తునకు ఉత్తర్వు

పోలీసు కాల్పులు, లాఠీఛార్జీ, బాష్పవాయుప్రయోగం సంఘటనలపై మేజిస్ట్రేటు దర్యాప్తునకు జిల్లాకలెక్టర్ శ్రీ జి కుమారస్వామిరెడ్డి ఉత్తర్వు చేశారు.

విజయవాడ పట్టణంలో గత రాత్రి 10 గంటలనుండి 144 సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలు విధించారు. నిషేధాజ్ఞలు ఈనెల 31వ తేదీ అర్ధరాత్రివరకు అమలులో ఉంటాయి.

పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఆర్. కె. మునుస్వామి రాత్రి బాగా పొడుపోయిన తర్వాత ఇక్కడకు వచ్చారు.

పోలీసు కాల్పులు జరపకుండా ఉన్నట్టయితే, ప్రత్యేక రాష్ట్రవాదులు, సమైక్యవాదుల మధ్య ఘర్షణల ఫలితంగా రక్తపు టేరులు ప్రవహించి, ఉభయపక్షాలలో జననష్టం ఎక్కువగా ఉండేదని పోలీసు సూపరింటెండెంట్ చెప్పారు.

సైథియాన్
పశు, కోళ్ళ సంపదలకు క్రిమికీటకాదుల నుండి తదితర సంబంధ తెగుళ్ళ నుండి సంపూర్ణ రక్షణ కొఱకు.

తెగుళ్ళు తగిలిన పశువులు పచ్చవడాయినట్లు కాలేవు.

నేడు సైథియాన్ మీ పశు,కోళ్ళ సంపదలకు క్రిమికీటకాదుల నెదుర్కొనే అవకాశాన్ని గలిగించి తెగుళ్ళ నుండి రక్షించి ఆరోగ్యకరమైన జీవితాన్ని ప్రసాదిస్తుంది.

డేమరకరం, వాడకం తేలిక, అంతేకాదు మితవ్యయములో లభ్యమయే తక్కువ ప్రమాదకరితమైన క్రిమి వినాశని.

సయానమిడ్ వారి సైథియాన్.

సైథియాన్
90 రకాల పంటలను ఎదుర్కొనే 100 వివిధ తెగుళ్ళను శక్తివంతంగా అదుపులో పెట్టగలదు.

కీటక తెగుళ్ళు మీ ధాన్యపు పంటలను నాశనం చేయగలవు— దాంతో పాటే మీ లాభాలను కూడ.

సైథియాన్ పలన, మీ పంటలకు అనోపమయిన క్రిమి నివారణోపాయాన్ని లభ్యం చేసుకోండి!

తక్కువ ప్రమాదకరమైన అనోపమయిన క్రిమి సంహారిణి, గనుక, సైథియాన్ అంటుగానే క్రిమి కీటకాదుల నాశనం చేస్తుంది.

డేమరకరమైన, బాగా పనిచేసే పోడిమగల సైథియాన్‌ను పంటమార్పేందుకు 1-3 రోజుల ముందు వాడవచ్చు పూర్తిగా పెరిగిన పంటకు వివిధమైన హాని కలగకుండానే.

సయానమిడ్ వారి సైథియాన్.

సైథియాన్
50 వివిధ కూరగాయల పంటలను లేక ఫలాల తోటలను ఎదుర్కొనే 75 రకాల తెగుళ్ళను నివారిస్తుంది.

మీ కూరగాయల ఫలవృక్ష తోటలను తెగుళ్ళు, క్రిమి కీటకాదులు ఆక్రమించినపుడు బర్కపే పరిష్కారం.

సైథియాన్.

తక్కువ ప్రమాదకరమైన శక్తివంతమైన క్రిమి సంహారిణి సైథియాన్ స్వల్ప మాత్రంగానే క్రిమి కీటకాదుల నాశనమొనరిస్తుంది, భారీ నష్టాలను నివారిస్తుంది.

ఊహింపరాని నష్టాల నుండి మీ పంటలను రక్షిస్తుంది.

కాయలు కోసే తరుణానికి 1-3 రోజుల ముందు సైథియాన్ వాడవచ్చు వివిధమయిన హాని కలిగించకు కనుక.

సయానమిడ్ వారి సైథియాన్.

సైథియాన్
ఉన్నత శ్రేణికి చెందిన మాలథియాన్

వ్యవసాయ విభాగం
సయానమిడ్ ఇండియా లిమిటెడ్,
పి.బి. బాక్స్ నెం. 9109, బొంబాయి-25.
CYANAMID
ప్రపంచమంతటా వ్యవసాయ వ్యవస్థకు తోడ్పడుతోంది.
అమెరికన్ సయానమిడ్ కంపెనీ యొక్క రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు

ఇన్‌ఫర్ ఏజన్సీస్
3-6-822 హైదర్‌గూడ, హైదరాబాద్-1.

రామ్‌మోహన్ ఎంటర్‌ప్రైజెస్
బాక్స్ నెం. 334, ఏలూరురోడ్, విజయవాడ

దళాలు, మోర్చాలతో వేర్పాటు ధోరణుల వ్యతిరేక ప్రచారం

పార్టీ కార్యకర్తలకు మార్క్సిస్టుపార్టీ ఆదేశం

విజయవాడ, డిసెంబర్ 25

ప్రాంతీయతత్వాన్ని వేర్పాటువాదాన్ని సంఘటితమైన ప్రతిఘటించాలని రాష్ట్ర మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఈ నెల 18, 19వ తేదీలలో సమావేశమై పార్టీ కార్యకర్తలను ఆదేశించినది

శ్రీ ఉ. రామం ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ పోరాటంలో అభ్యుదయవాదులు, ప్రజాస్వామ్యవాదులు, వామపక్షాలకు చెందినవారు కూడా చేరాలని పార్టీ విజ్ఞప్తి చేసినది. శ్రామికవర్గం సహకారం, వారి ఆందోళనేదే ఈ కోర్కెను సాధించుకోవడం సాధ్యంకాదని మధ్యతరగతి మేధావులైన ఎన్.జి.వోలు ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రహించాలని కోరినది.

రాష్ట్రం ఈనాడు తీవ్ర సంకటంలో ఉన్నదని ప్రభుత్వయంత్రాంగం స్తంభించిపోయినది. మంత్రివర్గంలో అనైక్యత ఏర్పడిందని, ఆర్థికంగా దివాళా స్థితి వచ్చిందని, కరువు కాటకాలు తాండవిస్తున్నాయనీ, మంజూరైనకొద్దిపాటి సహాయం కూడా ఉద్యోగులపనితనానివేత కారణంగా ఆపదలో ఉన్నవారికి అందటంలేదని పార్టీ తీర్మానంలో పేర్కొన్నది. పని చేస్తున్నదల్లా ఒక్క పోలీసు బలగం మాత్రమేనని స్పష్టం చేసినది.

ఈ పరిస్థితికి రాష్ట్రంలో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీలదే బాధ్యతఅని పేర్కొంటూ పార్టి ఇటివంటి ప్రాంతీయతత్వాన్ని వేర్పాటు ధోరణులను బలపరచే మాల్కీనిబంధనలను ప్రాంతీయ సంఘాలను ప్రధాని పంచసూత్రపథకాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నది. రాష్ట్రంలో ఉద్యోగాలు ఆర్థిక వనరులు అన్ని రంగాలు ఒకటి నిష్పత్తిలో ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలమధ్య కేటాయించాలనివారు ప్రతిపాదించారు.

వేర్పాటు వాదానికి వ్యతిరేకంగా పార్టీ కార్యకర్తలు దళాలను ఏర్పాటు చేసి, మోర్చాలు నిర్వహించి గ్రామ గ్రామాలలో పార్టీ విధానాన్ని ప్రజలకూ సవ్యజెప్పాలని ఆదేశించినది. ప్రదర్శనలు సభలు ఏర్పాటు చేసి వేర్పాటునినాదాన్ని చేపట్టిన భూస్వామి పెత్తందారీ వర్గం, స్వప్రయోజనాపరుల ఆటలు అరికట్టకపోతే శ్రామికజనం జీవితం దుర్భరమైపోతుందని హెచ్చరించారు.

బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించినట్లేనని హెరాల్డ్ పత్రిక వ్యాఖ్య

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో యుగోస్లావియా అభ్యర్థనాలను ఆమోదించడంద్వారా పాకిస్తాన్ బంగ్లాదేశ్‌కు సమితిలో పదవానికి గల హక్కును షేక్ ముజీబుర్‌రహమాన్ ప్రభుత్వాన్ని గుర్తించినట్లయినదని "హెరాల్డ్" దినపత్రిక వ్యాఖ్యానించింది

హెరాల్డ్‌దాన్ వార్తా పత్రికల సముదాయానికి చెందినది. పాకిస్తాన్ బంగ్లాదేశ్ స్వాతంత్ర్యాన్ని గురించి ప్రశ్నించడంలేదని బంగ్లాదేశ్ సమితి తీర్మానాలను అమలు పరచాలని కోరుతున్నదని ఈ పత్రిక వ్రాసినది.

ప్రపంచ [illegible] నిస్సందేహంగా బంగ్లాదేశ్ [illegible] అని [illegible] కొంతకాలంపాటు సమితిలో బంగ్లాదేశ్‌కు ప్రవేశం లభించినా లభించకున్నా షేక్ ముజీబుర్‌రహమాన్ ప్రభుత్వానికి కలుగబోయే నష్టంఏమీ లేదని హెరాల్డ్ పత్రిక పేర్కొన్నది.

రాజేంద్రనగర్ సమితి వార్షిక క్రీడోత్సవాలు

హైదరాబాద్, డిసెంబర్ 25

రాజేంద్రనగర్ సమితి నిర్వహించిన సమితి స్థాయి వార్షిక క్రీడోత్సవాలు ఈ నెల 21వ తేదీనుండి 23వ తేదీవరకు జరిగాయి

ఈ క్రీడోత్సవాలకు సమితి అధ్యక్షులు శ్రీ యమ్. రామ్‌రెడ్డి ప్రారంభోత్సవం చేసారు. గ్రామాభివృద్ధి అధికారుల శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీ రామ సోమయాజులు ప్రారంభోత్సవ సమావేశానికి అధ్యక్షత వహించారు. బి. డి. ఓ. శ్రీ జి. లక్ష్మణస్వామి క్రీడోత్సవాలగురించి మాట్లాడారు.

విద్యా విస్తరణాధికారి శ్రీ పి అదినారాయణ, స్కూళ్ళ ఇన్‌స్పెక్టర్ శ్రీ పటేల్ అధ్యర్యంలో ఇవి జరిగాయి.

విశాఖపట్నంలో సమైక్యతా సభ

విశాఖపట్నం, డిసెంబర్ 25

రాష్ట్ర సమైక్యాన్ని కాపాడవలసిన అవసరాన్నిగురించి మొన్నరాత్రి ఇక్కడ జరిగిన ఒక సభలో పలువురు వక్తలు ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్ సమైక్య సమితి అధ్వర్యాన జరిగిన ఈ సభకు విశాఖపట్నం పురపాలక సంఘ అధ్యక్షుడు శ్రీ అళ్ళారి దాసు అధ్యక్షత వహించారు.

రాష్ట్ర విభజనవల్ల కొత్త సమస్యలు రాగలవని వక్తలుహెచ్చరించారు. వేర్పాటువాదాన్ని పోత్సహిస్తున్నందుకు స్వార్థశక్తులనూ భూస్వామి వర్గాలనూ, వారు విమర్శించారు.

BANK OF INDIA

తమ
కాచిగూడ
బ్రాంచిని
8-5-1129, కాచిగూడ క్రాస్‌రోడ్స్,
హైదరాబాదు-500027 వద్ద
నేడే (26-12-1972)
ప్రారంభిస్తున్నారని తెల్పుటకు
సంతోషిస్తున్నారు!

జె. ఎన్. సక్సేనా
చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్

(A.A.)

ద్రాక్షోవిన్ స్పెషల్ మీ ఆరోగ్య సౌఖ్య సిద్ధికి
5 విధాలుగా పని చేస్తుంది.

ద్రాక్షోవిన్ స్పెషల్ [illegible]
ఆరోగ్యకరమైన, ఆనందమయమైన జీవితం [illegible]
Rajan Batra OLD [illegible]

ఓల్డ్ టేవర్న్ విస్కీ
ఏ సంధ్యా సమయమునైనను
ఒక క్రొత్త సంవత్సర దినముగా
మార్చును.

స్నేహితులు ఒక్కచోట చేరిన వెంటనే మంచు ముక్కల శబ్దము విస్కీ గ్లాసులో పడుతున్న నాజూకైన శబ్దము సంగీతము వలె వినబడును. కొంత సేపటికి స్నేహితుల కేకింతలు, నవ్వులు మీరు వింటారు. ఓల్డ్ టేవర్న్ వలన పొందు సరదా, ఉద్రేకములలో డిశంబరు 31వ తేది చాల దూరములో వుందన్న విషయము మీరు మరచి పోతారు.

SHAW WALLACE

ఓల్డ్ టేవర్న్—
ఒక గొప్ప సరదాయైన కలియక కై

OBM 24298/TEL

కాకానికి పలువురి శ్రద్ధాంజలి

(1వ పేజీ తరువాయి)

శ్రుతి తనకు వ్యక్తిగతంగా కూడా నష్టమనీ ఒంగోలు జిల్లాయిదేళాయి తెలియజేశారు కుటుంబంలో మునిగియున్న శ్రీ కాకాని కుటుంబానికి ఆయన తన సానుభూతిని తెలియజేస్తూ సందేశం పంపారు

రఘురామయ్య

విధానసభ స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి నేడొక సందేశమిస్తూ 73 సంవత్సరాల వయస్సులో సైతం సంపూర్ణ ఆరోగ్యంతో దృఢ విశ్వాసంతోఉన్న శ్రీ కాకాని ఆకస్మికంగా మరణిస్తారని నేను ఊహించనైనా లేక పోయాను అన్నారు శ్రీకాకాని తాను నమ్మినదానిని దృఢ విశ్వాసంతో ఆచరించెదరు అందువల్ల చాలా చిన్న స్థాయినుండి గొప్పనాయకుని స్థాయికి రాగలిగారు అన్నారు శ్రీ రంగారెడ్డి

ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి సుబ్బారెడ్డి శ్రీ కాకాని మృతిపట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేస్తూ "ఆయన నాకు కేవలం స్నేహితుడేకాదు కాక పెద్దన్నగారి వంటివారు. ప్రజల పయోజనాల కోసం ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సిద్ధికై పోరాటం సాగిస్తున్న తరుణంలో ఆయన మృతి రాష్ట్ర ప్రజలకు తీరని నష్టాన్ని కల్గిస్తున్నది" అన్నారు.

పరిశ్రమలశాఖ మాజీ మంత్రి శ్రీ జె. చొక్కారావు నేడొకసందేశమిస్తూకాంగ్రెస్ పార్టీకి, దేశానికి శ్రీ కాకాని అమోఘమైన సేవచేశారు వ్యవసాయశాఖ మంత్రిగా ఆయన జరిపిన పాలన దక్షత అందరినీ ఆశ్చర్యానికి చకితుల్ని చేసింది, రాష్ట్ర చరిత్రలోని క్లిష్టమైన దశలో ఆయన మృతివల్ల తీరని నష్టం వాటిల్లుతున్నది అన్నారు.

విద్యాశాఖ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి ఒక సందేశమిస్తూ శ్రీ కాకాని నాయకత్వమూ, సేవలు ప్రజలకు ఎంతగానో అవసరమైన క్లిష్టసమయంలోఆయన మృతి చెందటం తీరని నష్టం నిస్వార్థంతో ప్రజలకు ఆయన చేసిన సేవలు ఇతర ప్రజా సేవకులకు పోత్సాహాన్నికల్గిస్తాయని విశ్వసిస్తున్నాను అన్నారు.

మైనర్ ఇరిగేషన్ మంత్రి శ్రీ గోపాల నాయుడు శ్రీ కాకాని మృతిపట్ల సంతాపం ప్రకటిస్తూ "నా సహచరుడు, స్నేహితుడు శ్రీ కాకాని ఆకస్మిక మృతి వార్త నాకు దిగ్భ్రాంతి కలిగించింది. ప్రస్తుత పరిస్థితులో ఆయన మృతి మమ్మల్నందరినీ నిరాశా నిస్పృహల్లో ముంచివేసింది. రాష్ట్ర సంక్షేమానికి ఆయన ఎంతగానో కృషి చేశారు" అన్నారు.

మహమ్మద్ ఇస్మాయిల్

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ శ్రీ కాకాని మృతిపట్ల సంతాపాన్ని వ్యక్తంచేస్తూ "వీర కాకానిగా ప్రసిద్ధి పొందిన శ్రీ కాకాని వెంకటరత్నం ఆ పేరు కు తగ్గట్టుగానే నాయకుడుగానే మరణించారు పార్టీ కార్యక్రమాలను గ్రామ ప్రాంతాలలో అమలు జరపగలిగేట్లు చేయటంలో ఆయన కృతకృత్యులయారు.

మామూలు కాంగ్రెస్ సభ్యునిస్థాయినుండి ఉన్నత పదవికి ఆయన రాగల్గటానికి ఆయనలోని నిస్వార్థం ధైర్యం నాయకత్వ లక్షణాలే కారణాలు ఆయన మృతివల్ల రాష్ట్ర నాయకత్వంలో ఏర్పడిన శూన్యత మరొకరు భర్తీ చేయడం అసాధ్యం అన్నారు.

ఎమ్. వి. కృష్ణారావు

రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ ఎమ్. వి. కృష్ణారావు నేడొక సందేశమిస్తూ ఆంధ్ర ప్రాంతంలోని ప్రజలందరికీ ఆయన పేరు గుర్తుచేయడంవల్లనహాయం పొందిన వేలాది ప్రజలు ఆ యన ను జ్ఞాపకం ఉంచుకుంటారనీ అన్నారు.

ఆయనలోని ధైర్యము, నిష్కపటత్వము స్వాతంత్ర్యత ప్రజలకు ఆదర్శ ప్రాయాలని శ్రీ కృష్ణారావు అన్నారు.

డాక్టర్ కె. ఎల్. రావు

కేంద్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తి నీటి పారుదల మంత్రి డాక్టర్ కె ఎల్ రావు శ్రీ కాకాని మృతికి సంతాపాన్ని వ్యక్తంచేస్తూ ఆయన ప్రజా నాయకుడనీ, ప్రజల -అభివృద్ధికై ఆయన ఎంతో కృషి చేశారనీ, ఆయన ఆకస్మిక మృతి రాష్ట్రానికి, దేశానికి కూడా తీరని నష్టాన్ని కలుగజేసిందనీ అన్నారు.

విద్యుచ్ఛక్తి మంత్రిణి శ్రీమతి జయపద నేతోకి నందేశమిస్తూ శ్రీ కాకాని గొప్ప దేశభక్తుడనీ, బహుముఖ ప్రజ్ఞాశాలియైన వ్యక్తిఅనీ, ధైర్యసాహసాలు గల గొప్ప స్వాతంత్ర్య యోధుడనీ అన్నారు

కె. ఎమ్. ఎస్. ప్రసాద్

పార్లమెంటు సభ్యుడు శ్రీ కె.ఎమ్ ఎస్ ప్రసాద్ శ్రీ కాకాని వెంకటరత్నం మృతిపట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేసూ కృష్ణాజిల్లా లోక్ అధ్యక్షుడుగా విద్యాభివృద్ధికి శ్రీ కాకాని చేసిన సేవ విశేషమైనదనీ, అంతేకాక వ్యవసాయ మంత్రిగా రైతులకు శ్రీ కాకాని ఎనలేని సేవ చేశారనీ, పాలనరవరా పాలెక్కును విజయవంతంచేసి అయన శ్వేత విప్లవపితగా అనే గౌరవాన్ని పొందారనీ అన్నారు.

మహేంద్రనాథ్

రాష్ట్రవిద్యుచ్ఛక్తిశాఖమంత్రి శ్రీమహేంద్రనాథ్ శ్రీ కాకాని మృతిపట్ల సంతాపాన్ని వ్యక్తంచేస్తూ "ఆయనఆకస్మిక మృతివల్ల రాష్ట్రానికి తీరని నష్టం వీర్పడిందనీ అన్నారు.

గొప్ప లచ్చన్న

ఆంధ్ర ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ గొప్ప లచ్చన్న శ్రీ కాకానిమృతిపట్ల సంతాపాన్ని వ్యక్తంచేస్తూ "శ్రీ కాకాని గొప్ప యోధుడుగానే జీవితమంతా గడిపారు అలాగే వీరుడులాగానే మరణించారు. ఆయన సేవలూ, సలహాలు అవసరమైన క్లిష్టపరిస్థితిలో ఆయన ఆకస్మికంగా మృతి చెందటంపట్ల మూడుకోట్ల ఆంధ్రులు వ్యధ చెందుతారు" అని తెలియజేశారు.

శ్రీ కాకాని మృతి రాష్ట్రానికి తీరని నష్టమనీ, గొప్పదేశ భక్తున్ని మనం కోల్పోయామనీ మాజీ శాసన సభ్యుడు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య అన్నారు.

శాసన సభ్యుడు శ్రీ వసంత నాగేశ్వరరావు, ఆంధ్ర ప్రజాపరిషత్ కార్యదర్శి శ్రీ తుమ్మల చౌదరి వేర్వేరుగా ప్రకటనలు చేస్తూ శ్రీకాకాని ఆంధ్ర ప్రజల పయోజనాలకై పోరాడుతూ జీవితం బలింపారని అన్నారు

శాసన సభ్యులు శ్రీమతి సరోజిని అనందాబాయి శ్రీదామలపాటి రామారావు, ఆషిఫ్‌వాషా సంయుక్తంగా ఒక సందేశమిస్తూ శ్రీకాకాని సుస్థిరమైన విశ్వాసాలు గల వ్యక్తిఅనీ దీక్షాపరుడైన కార్యకర్తఅనీ ప్రజల సేవలో ఆయన తన జీవితాన్ని త్యాగం చేశారనీ అన్నారు

పంచాయతీరాజ్ పరిషత్ అధ్యక్షుడు శ్రీఎస్ యతిరాజారావు శ్రీకాకాని మృతి సంతాపాన్ని వ్యక్తంచేస్తూ శ్రీ కాకాని నమ్మినదానిని ఆచరించే వ్యక్తిఅనీ, ఆయన ఆత్మవిశ్వాసమూ, దీక్షాపరత్వమూ ముందతరాలవారికి ఆదర్శ ప్రాయం కాగల్గుతాయనీ అన్నారు.

తిమ్మారెడ్డి

బ్రహ్మానంద రెడ్డి మంత్రివర్గంలోని మాజీ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడొక ప్రకటనచేస్తూ ఆంధ్ర రాష్ట్ర సాధనకై పాటుపడి అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రానికై ఉద్యమం నడుపుతున్న శ్రీ కాకాని ఆకస్మిక మృతిని పోల్చారు.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకై అనేకమంది పాటుపడ్డారన్నా అటువంటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అవసరాన్ని గుర్తిస్తారని భావిస్తున్నాను అన్నారాయన.

విశాఖపట్టణం బార్ అసోసియేషన్

శ్రీ కాకాని మృతిపట్ల విశాఖపట్టణం న్యాయవాదుల సంఘం విచారాన్ని వ్యక్తం చేస్తూ స్థానీయ కాకానికి రాష్ట్ర ప్రజలు ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనకై ఉద్యమాన్ని తీవ్రతరంచేయటం ద్వారా మాతృదేవి నివాళులర్పించగల్గుతారంటూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

జనసంఘం

భారతీయ జనసంఘ్ కార్యదర్శి శ్రీ గోపాలరావు ఠాకూర్ నేడొక ప్రకటన చేస్తూ రాష్ట్ర విభజనకై జరుగుతున్న ఉద్యమానికాకాని మృతివల్లదీక్షల్లు ముగుస్తున్నాయనీ, ఉద్యమ నాయకులు తమ ఆశయాన్ని సాధించ గలిగేవరకూ పోరాటం సాగిస్తూ ఆయన ఆత్మకు శాంతిని కలుగజేయాలనీ అన్నారు.

రాష్ట్ర జనసంఘ్ కార్యదర్శి శ్రీబంగారు లక్ష్మణ్ నేడొక ప్రకటనచేస్తూ ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనకై శ్రీ కాకాని తీవ్రమైన ఉద్యమాన్ని సాగిస్తున్న సమయంలో, ఆయన నాయంత్వం ప్రజలకెంతో అవసరమైన సమయంలో ఆయన ఆకస్మాత్తుగా మరణించటం దిగ్భ్రాంతి కలిగిస్తున్నదన్నారు.

ఈశ్వరీబాయి

రాష్ట్ర రివల్టిక్ పార్టీ ప్రధాన కార్యదర్శి జాతీయనభ్యురాలు శ్రీమతి జె. ఈశ్వరీబాయి శ్రీ కాకాని మృతిపట్ల సంతాపాన్ని వ్యక్తంచేస్తూ "కాకాని వెంకటరత్నం తన పయస్సునుకూడా లెక్కచేయక ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకై మంత్రి పదవికి రాజీనామాచేసి ఉద్యమంలోనికి దూకారనీ ఉక్కు కాకానిగా ప్రసిద్ధిచెందిన ఆయన మృతికి తెలుగుప్రజలందరూ దుఃఖిస్తారని అన్నారు.

పార్లమెంటు సభ్యులు

పార్లమెంటులోని కాంగ్రెస్ సభ్యులు నేడు ఢిల్లీలో శ్రీ వి సత్యనారాయణ గృహంలో సమావేశమై శ్రీ కాకాని మృతిపట్ల సంతాపాన్ని వ్యక్తంచేశారు. ఆయన మరణవార్త తమకు దిగ్భ్రాంతిని కల్గించిందని వారన్నారు.

రాష్ట్ర కాంగ్రెస్ కమిటి మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ సిద్దారెడ్డి, విధాన సభలోని ఇండిపెండెంట్ సభ్యులాలు శ్రీమతి డి. ఇందిర, ప్రోగ్రసివ్ థింట్ నాయకుడు శ్రీ కె. రంగదాస్ ప్రభృతులు పలువురు సంతాప సందేశాలు పంపారు.

కాటేపోర్డ అధ్యక్షులు కె. రామచంద్రారెడ్డి కాకాని మృతి ఆంధ్రప్రజలకు తీరని నష్టాన్ని కలిగించుతున్నదని, పట్టుదలకు కాకాని మారు పేరని అన్నారు.

దేవేశ పరిశ్రమం సహకారమంత్రి జి. రాజారావు రాష్ట్రం తీవ్రసమస్యలతో కొట్టుమిట్టాడుతున్నప్పుడు కాకాని మృతి దురదృష్టకరమైనదని ఆయన గొప్పయోధుడనీ రైతుల మిత్రుడనీ తమ సంతాపాన్ని ప్రకటించారు.

ఇరిగేషన్‌శాఖమంత్రి పి. నరసారెడ్డి కాకాని మృతి రాష్ట్రానికి గొప్పనష్టమని అన్నారు.

విశాఖపట్టణంలో ఈ నెల 2 వ తేదీన విశ్వఫిల్మ్ నిర్వహించిన పోటీ సందర్భంగా తీసిన ఫోటో

విశాఖపట్నంలో "వేడ్ ఫర్ ఈచ్ అదర్" పోటీ నిర్వహణ

విశాఖపట్నం, డిసెంబర్ 25

ఇండియా టొబాకో కంపెనీవారు నిర్వహించే విశ్వ "మేడ్‌ఫర్ ఈచ్ అదర్" (ఈమూతోటూబాగా కుదిరిన దంపతులు) పోటీలో విశాఖపట్నంలో ఈ నెల 23వ తేదీ రాత్రి హోటల్ స్టన్‌అండ్‌సీలో జరిగిన ప్రాంతీయ పోటీలో యూనియన్‌కార్బైడ్‌కు చెందిన శ్రీ శ్యామ్‌చందాని దంపతులు ప్రథమ స్థానాన్ని, ఎం.ఎం.టి సి.కి చెందిన శ్రీ మోహన్ రావు దంపతులు రెండవ స్థానాన్ని పొందారు.

ముఖ్య అతిథి, హిందుస్తాన్ సోకాకర్మాగారం చెర్మన్ శ్రీ బాలకృష్ణారెడ్డి విజేతలకు ఇతరులకు క్రిసల్‌గాజు సామగ్రిని బహూకరించారు.

అనాటి పోటీకి 17 జంటలు వచ్చినవి. శ్రీ బాలకృష్ణారెడ్డికాక జిల్లా కలెక్టర్ సతీమణి శ్రీమతి అరంటు, పోలీస్ డిఐజి శ్రీ మహేందర్‌రెడ్డి, భారత్‌పెట్రోల్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె.యస్. శర్మ, డివిజనల్ సూపరింటెండెంట్ ఆఫ్ రెవెన్యూ శ్రీ ఎం.జి వర్మ కూడా జడ్జీలుగా వ్యవహరించారు.

దంపతులంతా బాగా అరూపూరేరూ కురిరినవారైనందున జడ్జీలు ప్రథమద్వితీయ స్థానాలు నిర్ణయించడానికి చాలా శ్రమపడవలసి వచ్చినది.

ఈపోటీ సరదర్శంగా మామూలుగా ఏర్పాటుచేసే డాన్స్‌లో బాలాముని పాల్గొన్నారు అర్ధరాత్రివరకు జంటలు డాన్స్ చేసూనే ఉన్నారు. శ్రీ జి. ఇ. లోలో వ్యాఖ్యాతగా ఉన్నారు.

అర్ధరాత్రి పూట ఇండియా టొబాకో శాఖ మేనేజర్ శ్రీ కె హెం ద్య ముఖ్యులందరి శ్రీ బాలకృష్ణ చెట్టిని పరిచయం చేశారు

శ్రీ శ్యామ్‌చందానీ దంపతులు 1973 జనవరి 20వ తేదీనాడు కలకత్తాలో జరిగే వైన్‌ల్స్ పోటీలో పాల్గొంటారు.

అనాటి కార్యక్రమం, సోవనీర్ ద్వారా వసూలైన 6700 రూపాయల మొత్తాన్ని వైజాగ్‌లోని జోసెఫ్ ఛర్చ్‌సుపరిత విరాళంగా ఇచ్చారు.

పరియేరూ ఈ విధంగానే పారమిక పోటీలు, తుదిపోటీలు సమయంలోవసూలైన ఇబ్బును దర్శ సంస్థలకు ఇస్తుంటారు.

విశ్వ ఫిల్మ్ సిగరెట్ ప్రచారానికి "మేడ్‌ఫర్ ఈచ్‌అదర్" పోటీ 1966లో ప్రారంభించారు. 1969లో 1970లో కూడా ఇవి జరిగాయి. 1971లో అర్థవసర పరిస్థితి కారణంగా ఈ పోటీ జరగలేదు.

ఈ సంవత్సరం ప్రాథమిక పోటీ కంపత్తా, జెన్‌నెక్స్‌పూర్, మూలియాజూట్, ఢిల్లీ, కాన్‌పూర్, జలంధర్, బొంబాయి, జబల్‌పూర్, అహమదాబాద్, కొచ్చిన్, మద్రాసు, బెంగుళూర్, హైదరాబాద్‌లలో కూడా జరుగుతుంది

విశ్వఫిల్మ్ నిర్వహించిన ప్రిలిమినరీ పోటీలో గెలుపొందిన దంపతులు శ్రీమతి శ్రీ శ్యామ్ చందాని.

తెలంగాణా బంద్‌కు పెక్కు సంస్థల మద్దతు

(1వ పేజీ తరువాయి)

రంగా వ్యతిరేకతను తెలుపుతూ వ్యాపార సంస్థలు ఇతర సంస్థల సస్పెంటీ మూసివేయవలసిందిగా వారు అభ్యర్థించారు.

ఈ సందర్భంగా మధ్యాహ్నం మూడు గంటలకు బ్యాంకు నౌకరీ నుండి ఉద్యోగులు పాల్గొనవలసిందిగా ప్రజలకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ ఉద్యోగులకు శ్రీ ఎం. సత్యనారాయణరెడ్డి, శ్రీ మతి ఈశ్వరీబాయి జి ఎమ్ అంజయ్య, మునీర్ జమాల్, పాన్నకుమార్ జైస్వాల్, విద్యార్థి నాయకులు నాయకత్వం వహిస్తారు

ఉద్యోగులు పోలీసులు అనుమతించరనీ శాంతియుతంగానైనా ఈ ఉద్యోగులు పాల్గొనవలసిందని ప్రజాసమితి నాయకులు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా సాయంత్రం 6గంటలకు సులాన్‌బజార్ క్రాస్‌రోడ్ వద్ద బహిరంగసభ జరుగుతుంది.

రిపబ్లికన్ పార్టీ మద్దతు

26వ తేదీ రోజు తెలంగాణా అంతటా బంద్ జరపాలని ప్రజాసమితి ఇచ్చిన పిలుపును సమర్థిస్తూ "బంద్"ను విజయవంతం చేయవలసిందని రిపబ్లికన్‌పార్టీ నగరశాఖ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ముల్కీ నిబంధనల అమలు కమిటి ప్రధాన కార్యదర్శి శ్రీ పి. అశోక్ అధ్యక్షత ఎహెంబారు.

బంద్ విజయవంతంచేసూ దుకాణాలు, వ్యాపారసంస్థలు మూసివేయాలని తెలంగాణా విద్యార్థుల అడ్వాక్ కమిటి అత్యవసర సమావేశంలో నిర్ణయించారు విద్యార్థి నాయకులను అరెస్టుచేయడాన్ని వారుఖండించారు

ముల్కీ బిల్లు చట్టసమ్మతం కాదనీ, ఉభయప్రాంతాల ప్రజలకు అది ఆమోదయోగ్యంగాలేదనీ సమస్యను పరిష్కరించే బదులు ప్రభుత్వం సమస్యను మరింత క్లిష్టతరంచేసిందనీ అందువల్ల ఈబిల్లుకుఆమోదముద్రవేయరాదని తెలంగాణా విద్యార్థి అడ్వాక్ కమిటి ప్రధాన సమితి కార్యదర్శి శ్రీ టి. శంకరప్ప, రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి ఒక టెలిగ్రామంపంపుతూ విజ్ఞప్తి చేసారు

ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని వెన్నుపోట పొడవజూచే శక్తులను వారు హెచ్చరించారు.

26వ తేదిన బంద్‌ను విజయవంతం చేయవలసిందిగా కార్యాచరణసమితి విజ్ఞప్తి చేసింది.

బంద్‌ను విజయవంతం చేయాలని పృథ్వీరాజ్ విశ్వవిద్యాలయం విద్యార్థినాయకుడు శ్రీ ఎమ్.సుబ్రహ్మణ్యం, కరీంనగర్‌విద్యార్థి నాయకుడు శ్రీ రత్నాకర్ వేరువేరు ప్రకటనలలో విజ్ఞప్తి చేసారు.

ఉపాధ్యాయుల మద్దతు

రేపు తెలంగాణా 'బంద్'లో అందరూ పాల్గొని విజయవంతంచేయాలని తెలంగాణా ఉపాధ్యాయుల సంఘం నగరశాఖ అధ్యక్షుడు శ్రీ డి. నారాయణరావు అధ్యక్షతన కార్యదర్శి మహమ్మద్ జహీరుద్దీన్ ఒక సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేసారు.

'బంద్'ను సమర్థిస్తూ తెలంగాణా యువ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కిషన్‌లాల్, ఎస్. ఎస్. రావు కళాశాల అధ్యక్షుడు శ్రీఎస్. ఆర్. విద్యాసాగర్, విద్యార్థి నాయకులు శ్రీ అజబుతుల్లా అన్సారీ (ఎస్.ఎస్.కాలేజి) శ్రీ వేమచందర్ రెడ్డి (ఇంజనీరింగ్‌కాలేజి) శ్రీ డి. శంకర్ (వి.వి.కాలేజి), శ్రీ హనుమంతరావు (సంయుక్త కార్యదర్శి విశ్వవిద్యాలయం టెయినింగ్ కాలేజి) శ్రీ కొమ్మిరెడ్డి రాములు (సాయంకాల న్యాయకళాశాల) శ్రీ పాండురంగారెడ్డి (అలియాబాద్ జూనియర్ కాలేజి) ఒక సంయుక్త ప్రకటన చేసారు.

వ్యాపార సంస్థలు, దుకాణాలు మూసివేసి ప్రశాంతంగా బంద్ విజయానికితోడ్పడాలని వారు కోరారు.

బంద్‌ను విజయవంతంచేయాలని రంపాచోడవరం ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ నరసింహారెడ్డి విజ్ఞప్తి చేసారు.

కరీంనగర్‌లో బంద్ విజయానికి ఏర్పాట్లు

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్ డిసెంబర్ 25

పార్లమెంటు, రాజ్యసభ ఆమోదం పొందిన ముల్కీబిల్లును రోసిపుచ్చుతూ ఈనెల 26వతేదీన తెలంగాణా "బంద్" సందర్భమున కరీంనగర్‌లో మొత్తం బంద్‌ను విజయవంతంచేసి వచ్చేనెల 1వ తేదీన నల్లజెండాల ప్రదర్శన జరుపవలసిందిగా ప్రజాసమితి విద్యార్థి నాయకులు సంయుక్త ప్రకటనలో కోరారు.

కరీంనగర్ జిల్లాకు హైదరాబాద్ సుల్తానాబాద్‌లకు గందిని న్యాయవాదులు సోమవారంనుండి ఒక వారంరోజులపాటు కోర్టులను బహిష్కరించారు ఎస్.టి పోలీసమ్మెకారణంగా కరీంనగర్‌లో ఎస్ టి పోలీసులపిలిచిన రెండురోజుల సమ్మె విజయవంతమైనట్లుగా ఎస్.టి.ఎ వారు తమ ప్రకటనలో తెలిపారు.

విద్యార్థుల ఉద్యోగింపులు

ప్రతిదినం నగరంలో ఏదో ఒకచోట విద్యార్థులు ఉద్యోగింప జరుపుతున్నారు "అంధులు మోసపోవాలి" వి వి. వాడాలి ప్రత్యేక తెలంగాణా కావాలి" పార్లమెంటు ఆమోదించిన బిల్లు తెలంగాణాకు అన్యాయం అను ఉద్యోగింపులో నినాదాలు చేస్తున్నారు. ప్రతిదినం విద్యార్థులను అరెస్టుచేస్తూ తర్వాత విడుదల చేస్తున్నారు. రోడ్డుపై అడ్డంగా పడుకొని ఉద్యోగింపు జరుపుటవలన ఆర్ టి.సి ప్రైవేటు వాహనాలకు ప్రతిదినం కొంత సేపటివరకు అంతరాయం కలుగుతున్నది.

వార్తాపత్రికల దగ్ధం

ఇండియన్‌ఎక్స్‌ప్రెస్ ఆంధ్రపత్ర ఆంధ్రజ్యోతి, ఆంధ్రజనత్రిక, సియాసత్, ఆంధ్రభూమి పత్రికల్ ప్రతులు హిందూ మున్నగు వార్తా పత్రికల మొత్తం కట్టలను 21వ తేదీన తెలంగాణావాదులు విద్యార్థులు బస్‌స్టాండ్, కలక్టరేట్ ఆఫీస్ దగ్గర తగలబెట్టారు. ముఖ్యంగా దక్కన్ క్రానికల్‌లో కరీంనగర్ వార్తలను సరిగా పచురించటం జరుగుచున్నదని విద్యార్థులు ఆరోపించారు. ముఖ్యముగా దక్కన్ క్రానికల్ ఏజంటు షాపుపై దాడిచేసి దుకాణంలోని దిన వార పత్రికలనుతగలబెట్టి "దొరికే"లను బట్టలు కొట్టారు.

దీనివలన కరీంనగర్‌లో 25-26,వ తేదీలలో దినపత్రికలేవీ రాలేదు రాష్ట్ర నాయకుల బొమ్మను ధ్వంసంచేసుకొని 24వ తేదీనుండిదినపత్రికలు మామూలుగా వచ్చేస్తాయి.

జిల్లా ప్రజాసమితి నాయకుడు శ్రీ డి. అంజయ్యలు అధ్యక్షతన సమావేశమై 26వతేదీ బంద్‌ను విజయవంతం చేయాలని సమావేశంలో తీర్మానించారు అమోదించారు

వి సుందర్‌రెడ్డి ప్రజాసమితి అధ్యక్షులు కరీంనగర్‌జిల్లా 26వతేదీ బందును పూర్తిగా అమలుజరపాలని అన్ని వ్యాపార వాణిజ్య ఇతర సంస్థలను కోరారు.

26నాటి బంద్‌లో వ్యాపార సముఖులు, కవులు, విద్యార్థుల లక్షిక సంఖ్యలో పాల్గొని బంద్ జయప్రదం చేయాలని ఉద్యోగింపును విజయవంతం చేయాలని విద్యార్థి కార్యాచరణ సంఘం తరఫున పి. సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసువారి వంచనకు గురికావద్దని ప్రత్యేక రాష్ట్ర వాదులకు విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 25

ప్రత్యేకరాష్ట్ర వాదాన్ని సమర్థించే పక్షపాతి లు పక్షం లేకుండా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకై కాంగ్రెస్ వారు ఒటిగా, ఆందోళన సాగిస్తారంటూ ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి సుబ్బారెడ్డి చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ, తెలంగాణా కాంగ్రెస్‌వారు కూడా అలాంటి అభిప్రాయాలనే వ్యక్తం చేసే సమాదమున్నదని ప్రజాసమితి ప్రతినిధి ఒకరు నేడిక్కడ వ్యాఖ్యానించారు

తుదివరకు ప్రజలపక్షం వహించాలో లేక కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఆదేశాలు మన్నించాలో ఎటూతేల్చుకోలేనిస్థితిలోఉన్న కాంగ్రెస్ నాయకులు 1969నాటి తెలంగాణా ఉద్యమానికి మద్దుపోటు పొడిచిన ప్రజలను నిర్లక్ష్యం చేసినట్లే ఈసారి కూడా ప్రజాపంథకు పాల్పడే ప్రమాదమున్నదని ఆయన హెచ్చరించారు.

తెలంగాణా రాష్ట్రానికై ముల్కీ నిబంధనల అమలు కమిటీ విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 25

ముల్కీ నిబంధనల అమలు కమిటి రాష్ట్రాన్ని విభజించవలసినదిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరినది. సికింద్రాబాద్‌లోని బాటగు చుచదేవాలులో గత రాత్రి ఈ కమిటి ఎస్. రామ్‌దాస్ అధ్యక్షత జరిపిన సమావేశంలో ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటును కోరుతూ నిర్ణయాన్ని తీసుకున్నారు.

తెలంగాణా ప్రజల కోరికలకు, తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్ కమిటి, తెలంగాణా ప్రాంతీయ సంఘం ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాలు వ్యతిరేకమని తెలంగాణా ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కొరకు పోరాడటంకన్నా గత్యంతరం లేదని ముల్కీ నిబంధనల అమలుకమిటి కార్యదర్శి రి పసంతరావు అన్నారు.

ప్రత్యేక తెలంగాణా నినాదంపై ఎన్నికయిన శాసన సభ్యులు, తెలంగాణా మంత్రులు వ్యక్తంగా వ్యవహరించుతున్నారని వారు తెలంగాణా ప్రజల అభిప్రాయానికి తల వంగాలని ఆయన అన్నారు.

డిప్యూటీ సాల్ట్ కమిషనర్ వారి కార్యాలయము

పి.బాక్సు: 600006

ఆంధ్రప్రదేశ్, ప్రకాశంజిల్లా, చీనగంజాం సాల్ట్ ఫ్యాక్టరీలో ఫ్యాక్టరీ లోపలి భాగంలోని రోడ్డు, కలిదుర్లు, బరిడి రాయలు, మిషనరీ వాడితోగనాలోరు బాగుచేయుటకుటెండరుకొరకు ఎవరైనా పేర్కొంటూ డిప్యూటీ సాల్ట్ కమిషనర్ 'బి' ప్రొవిన్స్ పోస్టుబాక్స్ నెంబరు 706, పి.బాక్సు-600006,వారికి 15-1-1973 మధ్యాహ్నం 3-00 గంటల్లోగా చేరునట్లు పంపవలయును. అంచనా మొత్తం రూ 29,1[illegible]/- (అవసరాలు మినహా మూడు) సంవత్సరాలు కైకరు రు 583/-లు తప్పనిసరి డిపాజిట్ పి.బి నెం. 7, పి.బాక్సువారి పేరిట దగ్గరలోని స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా లేదా రిజర్వుబ్యాంకులో చెల్లించి డిపాజిట్ స్లిప్ అసలు అడ్వాన్స్-కు.ఎం.టి వర్ పర్సు నం. ఇ 9/72-73 ఆఫ్ చీనగంజాం సాల్ట్ ఫ్యాక్టరీ" కాలాకు జమకట్టి దాఖలును రెండురుకు జరిపర్చి పంపాలి షెడ్యూలు మరియు ఇతర వివరాలలోచూసి రెండురు ఫారాలు సూపరింటెండెంట్ ఆఫ్ సాల్ట్, పెనుగుదురు సర్కిల్, గుడిజనపల్లి (తూర్పు గోదావరి జిల్లావారి నుండి మరియు ఫ్యాక్టరీవారి అడ్రస్ చీనగంజాం వార్తు సాల్టుఫ్యాక్టరీ వారినుండి 12-1-1973 వరకు కార్యాలయపు పనివేళలో పొందవచ్చును. చివరకు 15-1-73 మధ్యాహ్నం 3-30 గంటలకు తెరువబడును

Davp-563(23)/82

ఆకాశవాణి

బుధవారం 27-12-1972

హైదరాబాద్-ఎ

405.4 M (740 kHz)

ప్రసారము 1

ఉ॥ 6-00 వందేమాతరం 6-02 ఆంగ్లములో వార్తలు 6-04 మంగళధ్వని కార్యక్రమ వివరణ 6-10 భక్తి రంజని 6-40 సూక్తి కావళి 6-45 వాద్యగోష్ఠి 6-55 పాడి-పంట 7-02 ఆంగ్లములోవార్తలు 7-04 కార్యక్రమ వివరణ 7-05 తెలుగులో వార్తలు 7-15 కె పుష్ప 8-00 హిందీలోవార్తలు 8-10 ఆంగ్లంలో వార్తలు 8-20 మారెళ్ళ శేషవరావు: వయొలిన్ 9-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ॥ 12-05మారెళ్ళ శేషవరావు:వయొలిన్ 12-20 హిందీ పాఠము 12-30 తెలుగులో వార్తలు 12-40 కార్మికుల కార్యక్రమము 1-10చిత్రసీమ 1-30 మహిళా సమాజం 1-59 వాతావరణ సూచన 2-00 ఆంగ్లంలో వార్తలు 2-10 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా॥ 5-30 సుఖసంసారం 5-55 సుఖసంసారం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15ఉర్దూలో వార్తలు 6-25 ప్రసార విశేషాలు 6-30 గ్రామసీమలు 6-55 సేద్య సమాచారం 7-00 అనగ అనగ: కథాని క 7-05 తెలుగులో వార్తలు 7-15 ఇలా వారిని 7-45 వార్తావాహిని 8-00 చిత్రసీమ 8-15 చిత్రగీంచవలెను 8-30 లలిత సంగీతం 8-45 అజ్ఞాత సాహితీ సేవ నాటిక 8-45 హిందీలో వార్తలు 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 కె పుష్ప 9-30 సంగీతోత్సవం మద్రాసు నుండి రిలే 11-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

217.4 M (1380 kHz)

ప్రసారము 1

ఉ॥ 6-30 వందేమాతరం మంగళధ్

ముల్కీబిల్లులో హామీల దృష్ట్యా రాష్ట్ర సమైక్యత రక్షణకు తీవ్ర కృషి

విజయవాడసభలో రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి తమ్మారెడ్డి సత్యనారాయణ ప్రకటన

విజయవాడ, డిసెంబర్ 25 (పిటిఐ)

ఆంధ్ర ప్రాంతానికి ఇవ్వబడిన హామీల దృష్ట్యా రాష్ట్ర సమైక్యతను కాపాడటానికి ఎటి త్యాగాలకైనా సిద్ధంగా ఉండాలని రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ నిన్న రాత్రి ఇక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ చెప్పారు

మితవాద కమ్యూనిస్టుల, పట్టణ కాంగ్రెస్‌లోని ఒకవర్గంవారుతలపెట్టిన విధ్వంసాలు చేసిన ఈరేగింపు అనంతరం ఏలూరు రోడ్డువద్ద జరిగిన సభలో శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ ప్రసంగించారు. సభ సమీపాన పైదానంలో జరపాలని మొదట నిశ్చయించినా ప్రత్యేకవాదుల అటకాయింపు కారణంగా ఏలూరురోడ్డులో జరపవలసి వచ్చింది.

ఆంధ్రప్రాంత మంత్రులు అడిగిన ప్రశ్నలకు వివరాలు లభింపజేస్తూ ముల్కీ బిల్లు ఆమోదం జరిగిన అనంతరం కూడా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంకోసం ఆందోళన ఎందుకు జరగాలి ? అని ఆయన ప్రశ్నించారు. తర్వాత పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కమిటీ కార్యదర్శి శ్రీ చదలవాడ వెంకటరావు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రవాదులు ఎంతగా వ్యతిరేకించినప్పటికీ ఇట్టి ఊరేగింపులూ సభలూ రాష్ట్రం అంతటా నిర్వహిస్తామని అన్నారు.

రాష్ట్రసమైక్యతను కాపాడాలనీ ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమకారులకు వ్యతిరేకంగా పోరాటం సాగించాలనీ ప్రతిజ్ఞచేస్తూ ఈ సభలో ఒక తీర్మానం ఆమోదించారు

పాకిస్తాన్‌లో బెంగాలీల దురవస్థ

కాలిఫోర్నియా, డిసెంబర్ 26 (ఎ పి)

పాకిస్తాన్ జైళ్లలో 2 వేల బెంగాలీలను అక్రమంగా ఉంచి వేధించుతున్నారు. సాధారణ కైదీలకు ఉండే హక్కులు సౌకర్యాలు వారికి లేకుండా వారిపట్ల దారుణ పెట్టుతున్నారని అంతర్జాతీయ రక్షణ కమిటీ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

పాకిస్తాన్ వదలి వెళ్లిపోతారనే మిషతో పాకిస్తాన్ రక్షణ నిబంధనల క్రింద ఈ బెంగాలీలను నిర్బంధించారు. ఈరక్షణ నిబంధనల క్రింద నేరారోపణ చేయకుండా ఆరు నెలల వరకు నిర్బంధంలో ఉంచవచ్చును

పాకిస్తాన్‌ను వదలివెళ్తున్న బెంగాలీలను పట్టుకున్నవారికి మనిషికి వెయ్యి రూపాయల చొప్పున పాక్ ప్రభుత్వం బహుమతి ఇస్తున్నది

భారతీయ శిబిరాలలో 91 వేల మంది పాక్ పౌరులు సైనికులు నిర్బంధంలో ఉన్నంతకాలం పాకిస్తాన్ నుండి బెంగాలీలను వెళ్లిపోనివ్వరాదని పాక్ ప్రభుత్వం నిర్ణయించినది.

పాకిస్తాన్‌లో 130 వేల బెంగాలీలు ఉన్నారు. పాకిస్తాన్ ప్రభుత్వం ఇరాక్, అఫ్ఘనిస్తాన్ సరిహద్దుల వెంట 39 వేల బెంగాలీ సైనికులను వారి కుటుంబాలను శిబిరాలలో ఉంచినది

పాక్ ప్రభుత్వ ఉద్యోగాలలోకల బెంగాలీలనందరినీ 1971 జూలైలో తొలగించి వేశినది.

నిరవధికంగా సమ్మెకు రాజమండ్రి గెజిటెడ్ అధికారుల నిర్ణయం

రాజమండ్రి, డిసెంబర్ 25 (పి టి ఐ)

ముల్కీ నిబంధనల బిల్లుకు ఆక్షేపణగా నిరవధిక సమ్మె ప్రారంభించాలని రాజమండ్రి గెజిటెడ్ అధికారులు నిన్న ఒక సమావేశం జరిపి నిశ్చయించుకున్నారు. ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకోవాలని కూడా వారు సంకల్పించారు.

విద్యుత్ పరికరాలకు ఆధిగండి!

KANGAROO

సర్వీస్ మరియు ఫ్లష్‌టైప్
విద్యుత్ పరికరాలు
ఎలక్ట్రికల్ స్విచ్ గేర్
ఫ్యూజ్ గేర్, కంట్రోల్ గేర్
బరన్‌క్లాడ్ స్విచెస్, మరియు
ఫ్యూజు యూనిట్లు

తయారీదార్లు

కుసుమ్ ఇండస్ట్రీస్
(ఎలక్ట్రికల్స్)
పి బి బాక్స్ 108
కుసుమనగర్, హైదరాబాద్-500035
ఫోను: 59068

(SABA)

సికిందరాబాద్‌లో దివ్య జీవన మహాసభలు

హైదరాబాద్ డిసెంబర్ 26

రాష్ట్రంలో 16వ దివ్యజీవన మహాసభలు సికిందరాబాద్‌లోని కీస్ హైస్కూలు ఆవరణలో ఈనెల 30 నుండి జనవరి 1 వరకూ జరుగుతాయి.

ఈనెల 28 సాయంకాలం 6 గంటల నుండి 29 సాయంకాలం 6 గంటల వరకు మారేడుపల్లిలోని దివ్యజీవన సంఘాలలో అఖండ హరినామ సంకీర్తన జరుగుతుంది. 29న సాయంత్రం శ్రీరామనామ లిఖిత పుస్తకాల ఊరేగింపు జరుగుతుంది.

ఈ మహాసభలకు దివ్యజీవన సంఘాధ్యక్షులు పరమపూజ్య శ్రీ చిదానందస్వామి అధ్యక్షత వహిస్తారు.

ఈసభల సమయంలో ప్రతిదినము ఉదయము బ్రహ్మముహూర్త పారాయణలు సుప్రభాతము, ప్రభాత్‌ఫేరీ, భగవద్గీత పారాయణ, విష్ణు సహస్రనామ పారాయణ, ఉపనిషత్ పఠన ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం 3 గంటల వరకు సంకీర్తన, మహాత్ముల ఉపన్యాసములు, రాత్రి 8 గంటలకు చిదానందస్వామి సత్సంగము జరుగుతాయి.

ఈసభల సందర్భంగా భగవద్గీత, విష్ణు సహస్రనామము, శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం పఠనపోటీలు, యోగాసన ప్రదర్శన లిఖిత జప పోటీలు జరుగుతాయి

పోస్టుబాక్స్‌లో పాము

హైదరాబాద్, డిసెంబర్ 25

యూనివర్సిటి సైన్స్‌కాలేజి కెమిస్ట్రీ, ఫిజిక్స్ డిపార్టుమెంట్ భవనాలమధ్య ఒక చెట్టుకుకట్టిన పోస్టు బాక్స్‌లో ఈనెల 18వ తేదీనాడు ఒకపాము కనిపించినది పోస్టుమాన్ ఒక కర్రసహాయంతో ఉత్తరాలన్నీ బయటపడగొట్టి పంత ప్రయత్నం చేసినా పాము బయటకు రానందున కొంత ఎండుగడ్డి ప్రోగువేసి పెట్రోలో పెట్టి నిప్పంటించారు అప్పుడు అది బయటకువచ్చింది బానిని జనం రాళ్లతో కొట్టిచంపారు. చెట్టుకు పోస్టుబాక్స్ కట్టడం ప్రమాదకరమని జనం అభిప్రాయపడ్డారు.

జాలరులకు ఆపత్కాల తక్కావి రుణాల పంపిణీకి చర్యలు

మత్స్య పరిశ్రమశాఖ డైరెక్టర్ ప్రకటన

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్నం, డిసెంబర్ 25

ఆపత్కాల రుణాలు మంజూరు చేయడానికి మత్స్య పారిశ్రామికాభివృద్ధి శాఖకు వస్తోన్న ఒక్కో రూపాయలు తేటాయించారనీ మత్స్యపారిశ్రామికుల అవసరాన్ని బట్టి ఒక్కొక్క కుటుంబానికి 50 రూపాయల నుండి వాలుగువందల రూపాయల వరకు ఆపత్కాల తక్కావీ రుణాలు ఇస్తారని మత్స్యపారిశ్రామికాభివృద్ధి శాఖ డైరెక్టర్ శ్రీ కె చంద్రయ్య నిన్న ప్రకటించారు.

శ్రీ చంద్రయ్య విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో రెండు రోజులు పర్యటించిన అనంతరం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, సహకారసంఘాలు, పంచాయతీరాజ్ సంస్థల అధికారుల సహకారంతో తక్కావీరుణాల పంపిణీకోసం కోస్తా జిల్లాలకు అధికారులను పంపినట్టు తెలిపారు.

శ్రీకాకుళం, మంచిలీపట్నంలో పడవల నిర్మాణకేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేసినదని డైరెక్టర్ చెప్పారు.

హిందీవిద్యార్థుల సదస్సు

హైదరాబాద్, డిసెంబర్ 25

అఖిలభారత హిందీసంస్థా సంఘ్ ఆధ్వర్యాన దక్షిణభారత హిందీ ప్రచారసభ, (ఆంధ్ర) హైదరాబాదు కార్యాలయ భవనంలో అంతర్రాష్ట్రీయ హిందీ విద్యార్థుల సదస్సు ఈనెల 26నుండి జనవరి 11 వరకు జరుగుతున్నది. ఢిల్లీనుండి 20, రాజస్థాన్‌నుండి 20, మైసూరునుండి 20, ఒరిస్సానుండి 20, ఆంధ్రప్రదేశ్‌నుండి 20 మొత్తం 100మంది విద్యార్థులు, పదిమంది ఉపాధ్యాయులు యీ సదస్సులో పాల్గొంటారు వివిధ ప్రాంతాలకు వివిధ భాషలకు చెందిన విద్యార్థులమధ్య భావసామైక్యత పెంపొందించడం యీ సదస్సు లక్ష్యం. కేంద్ర ప్రభుత్వ సహకారంతో దీన్ని ఏర్పాటు చేస్తున్నారు.

28 వ తేదీ నాడు సాయంత్రం యీ సదస్సు జరుగుతుంది అఖిల భారత హిందీ సంస్థా సంఘ్ అధ్యక్షులు శ్రీ గంగాశరణ్ సిన్హా, ఎం పి. అధ్యక్షత వహిస్తారు కేంద్ర ప్రభుత్వ హోమ్‌శాఖ హిందీ సలహాదారు శ్రీ జగదీశ్‌చంద్రమాథుర్ సదస్సును ప్రారంభిస్తారు.

ఈ సందర్భంలో దక్షిణ భారత హిందీ ప్రచార సభ, ఆంధ్ర కార్యాలయ భవనంలో నిర్మించబడిన నూతన భవనానికి హిందీయేతర ప్రాంతాల హిందీ రచయితల గ్రంథ ప్రదర్శనానికి ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తి ఆవుల సాంబశివరావు ప్రారంభోత్సవం చేస్తారు.

"బ్రిటన్ కామన్వెల్తు దేశాల అనుబంధం రద్దు కాబోదు"

క్రిస్మస్ సందేశంలో ఎలిజబెత్‌రాణి ప్రకటన

లండన్, డిసెంబరు 26 (రాయిటర్)

వచ్చే జనవరి 1నుండి బ్రిటన్ ఐరోపా ఉమ్మడి మార్కెట్‌లో ప్రవేశించనున్నప్పటికి కామన్‌వెల్తు దేశాలతో బ్రిటన్ సంబంధాలు యథాతథంగానే కొనసాగుతాయని ఎలిజబెత్‌రాణి తమ వార్షిక క్రిస్మస్ సందేశంలో తెలియజేశారు.

ఐరోపాదేశాలతో ఏర్పరచుకుంటున్న సంబంధాలవల్ల కామన్‌వెల్తు దేశాలతోగల సంబంధాలు రద్దు కాబోవని ఆమె అన్నారు బ్రిటన్ ఇతర ఉమ్మడి మార్కెట్ దేశాలూ సంయుక్తంగా కలసి పనిచేసినట్లయితే ప్రపంచ మంతటికీ ఇతోధికప్రయోజనం లభిస్తుందని ఆమె అన్నారు.

సమ్మెలో పాల్గొంటున్న జలంధర్ పర్సా ఉద్యోగులకు కత్తిపోట్లు

పంజాబ్ జర్నలిస్టు నాయకుని ప్రకటన : సమ్మె విరమణ ప్రసక్తి లేదని స్పష్టీకరణ

చండీగఢ్, డిసెంబర్ 25 (యు ఎన్ ఐ)

గత 34 రోజులుగా సాగుతున్న జలంధర్ వారా పత్రికల సిబ్బంది సమ్మెను బేషరతుగా విరమించుకొనే ప్రసక్తిలేదని పంజాబ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘ కార్యాచరణ సమితి నేడు ప్రకటించింది

సమ్మెచేస్తున్న వారా పత్రిక కార్మికులలో ఇద్దరు కత్తిపోట్లకు గురియైనారనీ, ఆ రెండు సంఘటనలే "తాజా పరిణామాల ధోరణుల"ను సూచిస్తున్నాయనీ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షుడు ఇందర్‌జిత్ సూద్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

"కార్మికులను కొట్టడానికి గుండాలను కిరాయికి తెచ్చుకుంటున్నారు" అని ఆయన అన్నారు.

కలకత్తాలో కాంగ్రెస్ అధ్యక్షుడు శర్మకు స్వాగతం

కలకత్తా, డిసెంబర్ 25 (పి టి ఐ)

కాంగ్రెస్ మహాసభలకు అధ్యక్షత వహించడానికి ఎ.ఐ.సి.సి అధ్యక్షుడు శ్రీ శంకర్ దయాళ్ శర్మ నేడిక్కడకు వచ్చిన సందర్భంగా ఆయనకు సీల్దా రైల్వేస్టేషన్‌లో ఘనంగా స్వాగతం పలికారు.

శర్మ జిందాబాద్ ఇందిరాగాంధీ జిందాబాద్, వందేమాతరం అంటూ నినాదాలు చేసారు

అప్పర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌లో ప్రత్యేక కోచితో శ్రీ శర్మ ఇక్కడ డి కి 11-48 గంటలకు చేరుకున్నారు.

బెంగాల్ పి సి సి అధ్యక్షుడు శ్రీ అరుణ్ మొయిత్రా ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థశంకర్‌రే అయనకు స్వాగతం పలికారు

పి సి. సి కార్యదర్శి పార్లమెంటు సభ్యుడు శ్రీ ప్రియరంజన్ మునిషి మాజీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ కూడా హాజరైనారు.

కాంగ్రెస్ సేవాదళ్ వాలెంటీర్లు ఇచ్చిన గౌరవవందనాన్ని శ్రీ శర్మ స్వీకరించారు రాష్ట్ర హోమ్ మంత్రి శ్రీ సుబతో ముఖర్జీ నడుపగా టాపులేని జీపులో శ్రీ శంకర్ దయాళ్ శర్మను ఊరేగింపుగా తీసుకొని వెళ్ళారు. ఆయన వెంట ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్‌రే పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ అరుణ్ మిత్ర ఎ. ఐ. సి. సి ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్‌లు ఉన్నారు కాంగ్రెస్ మహాసభలు రేపు ప్రారంభమవుతాయి.

కలకత్తాలో కాంగ్రెస్ మహాసభల సందర్భంగా శాంతి భద్రతల ఏర్పాట్లు

విధాన్‌నగర్ డిసెంబర్ 26 (పి టి ఐ)

ఈ నెల 25 నుండి 5 రోజులపాటు ఇక్కడ జరుగనున్న కాంగ్రెస్ మహాసభల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకై మొత్తం 6500 మంది పోలీసు అధికారులనూ ఇతర సిబ్బందినీ పశ్చిమ బెంగాల్‌కు ప్రభుత్వం నియోగించింది.

ఇక్కడ శాంతి భద్రతల ఏర్పాట్లను గురించి పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ రంజిత్‌గుప్త పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ జన సమ్మర్దాన్ని అదుపు చేయటంలోనూ సభలకు హాజరు కావటానికై వచ్చే వారికి సహాయపడటంలోనూ కలకత్తా నగర పోలీసులు రాష్ట్ర పోలీసులకు తోడ్పడతారని చెప్పారు

ఈ సభలు జరిగే ప్రదేశానికి సమీపంలోనే 14 ప్రాథమిక చికిత్సా కేంద్రాలు 20 పడకల అస్పత్రి, సంచార హృద్రోగ చికిత్సాలయం, తొమ్మిది ఫైర్ స్టేషన్లు ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు.

ఇండియన్ ఎయిర్ లైన్స్ సంస్థ ప్రాంతీయ డైరెక్టర్ శ్రీ జి. డి మాథుర్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ సభలకు హాజరయ్యే వారికి పూర్తి సమాచారాన్ని అందజేయటానికి టిక్కెట్ రిజర్వేషన్ చేయించు కొనటానికి విధాన్‌నగర్ వద్దనే తమ కార్యాలయ శాఖను ఏర్పాటు చేశామని చెప్పారు.

తునికిఆకు కూలిరేట్ల నిర్ణయానికై ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాద్ డిసెంబరు 25

వ్యవసాయ కార్మిక సంఘం అధ్యర్థాన ఒక ప్రతినిధివర్గం ఇటీవల ముఖ్యమంత్రిని కలసుకొని బీడి ఆకులు ప్రోగువేసే కార్మికుల కూలీ రేటును ఒక క్రమస్థాయిలో నిర్ణయించాలని కోరారు

ఈ ప్రతినిధి వర్గంలో మార్క్సిస్టుపార్టీ శాసనసభ్యుడు శ్రీ యమ ఓంకార్ రాష్ట్ర వ్యవసాయ కార్మికుల సంఘం అధ్యక్షుడు శ్రీ టి బాపనయ్య ప్రధాన కార్యదర్శి శ్రీ యల్ బి గంగాధరరావు, సహాయ కార్యదర్శి శ్రీ టి. వి. చంద్రం ఉన్నారు

వీరు ఆదిలాబాద్ ప్రధాన అటవీశాఖ అధికారిని రాష్ట్ర అహారవ్యవసాయశాఖ కార్యదర్శిని కూడా కలిసారు.

వందల ఆకులలో కూడిన ఒక కట్టకు 12 పైసల చొప్పున కూలిని నిర్ణయించాలని వారు సూచించారు ఈ విధానం వచ్చే యేటినుండే అమలులోకి రావాలని వారు కోరారు

కాంగ్రెస్ మహాసభలో వంటశాల సమీపం అగ్నిప్రమాదం

కలకత్తా, డిసెంబర్ 25 (యు ఎన్ ఐ)

74వ కాంగ్రెస్ మహాసభకు ఏర్పాటు చేసిన వంటశాలకు ఉప్పునిదున్ను పాంతంలోని బాబా అణు శక్తి కేంద్రానికి మధ్యనున్న సాయంత్రం అగ్ని ప్రమాదం సంభవించినది ప్రస్తుతం ఈ స్థలాన్ని బిధాన్ నగర్ అని వ్యవహరించుతున్నారు

ఎట్టి నష్టం సంభవించకముందే రెండు ఫైర్ బ్రిగేడ్ ఇంజన్లు వచ్చి మంటలను చల్లార్చినవి ఈ అగ్నిప్రమాదం కారణం తెలియరాలేదు

పలహారానికి మరియు మధ్యాహ్నభోజనానికి ప్రశాంతమైన వాతావరణం

'ఉమర్ ఖయ్యాం'

(ఎయిర్ కండిషన్డ్)

(బార్ అండ్ రెస్టారెంట్)

బైరతాబాద్, హైదరాబాద్ ఫోను: 86781

తందూరి చికెన్‌లో

కొత్త రుచి

భారతీయ మరియు చైనీయుల రుచికరమగు

ఆహార పదార్థములు

మరియు

మీరు ఎన్నుకొనే

మధుర పానీయాలు

(Jamsheed)

మీ డబ్బుకు సెక్యూరిటీచ్చే నిమిత్తం

మీ వద్దకే వస్తున్నాం!

చౌటుప్పల్‌లో

(నల్గొండజిల్లా)

27-12-1972 తేదీన

సబ్ ఆఫీస్‌ను ప్రారంభిస్తున్నాము!

కె. డి. శాండిల్య

సెక్రటరీ అండ్ ట్రెజరర్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హైదరాబాదు సర్కిల్

సేవకై స్టేట్ బ్యాంక్

కుటుంబము అంతటికి

ఫోస్‌ఫోమిన్

వల్ల ఆరోగ్యము కలుగును



ఫోస్‌ఫోమిన్
ది కాంప్లెక్స్ విటమిన్లు
మరియు మర్రిపళ్ళ
గ్లిసరోఫాస్ఫేట్ల గలది

- శక్తిని పెంపొందించును
- ఆకలిని అధికము చేయును
- సహన శక్తిని హెచ్చించును
- శరీరము యొక్క రోగనిరోధక శక్తిని ఎక్కువచేయును.

ఫోస్‌ఫోమిన్... ఆకుపచ్చని పండ్ల రుచిగల విటమిన్ టానిక్

SARABHAI CHEMICALS

Shilpi HPMA 17/72 Tel

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకు ఉద్యమం

నల్లగొండజిల్లా నాయకులసమావేశంలో నిర్ణయం

హైదరాబాద్, డిసెంబర్ 25

ముల్కీ నిబంధనలపై 'బ్లాక్ బిల్లును' పార్లమెంటులో ప్రవేశపెట్టడంద్వారా ప్రధాని తెలంగాణా ప్రజల ప్రయోజనాలను అలక్ష్యం చేసినందు అందువల్ల ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు కోసం పోరాటం సాగించాలని నిన్న నల్లగొండలో జరిగిన ఒక సమావేశంలో నిర్ణయించినట్టు నల్లగొండజిల్లా హుజూర్ నగర్ శాసనసభ్యుడు శ్రీ కె జితేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేసారు.

ఈ సమావేశానికి జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ రంగారెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా సమితుల అధ్యక్షులు, శాసనసభ్యులు రద్దయిన ప్రజాసమితి నాయకులు, న్యాయవాదులు మేధావులు పెక్కుమంది హాజరైనారని ఆయన తెలియజేసారు.

కాంగ్రెస్‌లో రద్దైన ప్రజాసమితి విలీనానికి తమిళ్లు లిన్నంగా ఉన్న దృష్ట్యా మాజీ ప్రజాసమితికి చెందిన ప్రస్తుత మంత్రులంతా బయటికి వచ్చి తెలంగాణా ఏర్పాటుకు పోరాటం సాగించాలని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

తాలూకా, సమితి స్థాయిలలో ప్రజా కార్యాచరణ కమిటీలను ఏర్పాటు చేయాలనీ ఈ కార్యక్రమం ఈనెల 31వ తేదీలోగా పూర్తి కావాలనీ అన్ని స్థాయిలలోని ప్రజలు పోరాటంలో పాలొనడానికి ముందుకు రావాలని వీరు విజ్ఞప్తి చేసారు.

సమితి స్థాయి ప్రతినిధుల సమావేశం రద్దైన ప్రజాసమితి జిలాశాఖ అధ్యక్షుడు శ్రీ ఎ. వేణుగోపాలరావు అధ్యక్షతన ఇందిలో ఈనెల 31వ తేదీన జరుగుతుందనీ ఈ సమావేశానికి ఆయన కన్వీనర్‌గా వ్యవహరిస్తారని ఈ ప్రకటనలో తెలియజేసారు

వియత్నాంపై బాంబు దాడుల నిలుపుదలకై జి. ఎస్. పాఠక్ విజ్ఞప్తి

మాస్కో డిసెంబర్ 26 (యు. ఎన్. ఐ)

వియత్నాంపై బాంబు దాడులను వెంటనే నిలిపివేసి శాంతి ఒప్పందానికై సత్వర చర్యలు గైకొనవలసిందిగా ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్ నిన్న అమెరికాను కోరారు.

సోవియట్ యూనియన్ 50 వ వార్షికోత్సవాల సందర్భంగా ఇక్కడ ఏర్పాటయిన సభలో భారత ప్రతినిధి వర్గనాయకునిగా మాట్లాడుతూ వియత్నాంలో జరిగిన దురదృష్టకరమైన సంఘటనలవల్ల భారత ప్రభుత్వం పూర్తిగా ఆనంతృప్తి చెందినదని ఆయన అన్నారు. పారిస్ చర్చలలో పురోభివృద్ధి సాధించగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేసారు.

భారత-రష్యా మైత్రీఒడంబడిక గురించి వర్ణిస్తూ ఇది అంతర్జాతీయ శాంతికి, సమైక్యతకు దోహదం చేయగలదని శ్రీ పాఠక్ అన్నారు.



గరిష్ఠధర: 10 కి 60 పైసలు, 1 కి 6 పైసలు. స్థానిక పన్నులననుసరించి ధరలో మార్పు ఉండును

S 6470

కళ్యాణ

26, 27, 28 తారీఖులు
ఉదయం 11-30 ఆట
రంగమహల్ రహస్యం
తా: భారతి, విజయలలిత, బి వి రాధ
ఉదయకుమార్, నరశింగరాజు

నేడే చూడండి!
శ్రీ మహేశ్వరి మూవీస్
మా యింటి వెలుగు
నిర్మాత: పైడిమర్రి
దర్శకత్వం: విజయ్
విజయలక్ష్మి
అమీర్ పేట, హైదరాబాద్
రోజూ 2-30, 6-00, 9-30

39వ సంయుక్త వారం
పండంటి కాపురం
రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-40
సుదర్శన్
6వ వారం
హనుమాన్ రమేష్ రాజేశ్వరి
మహబూబ్‌నగర్ బోధన్ జనగాం

6వ సంయుక్త వారం
నూంవాన్ ఫిల్మ్స్
పర్ చాయియా (పూజికలర్)
సంగీతం ఆర్. డి. బర్మన్
వినోద్‌ఖన్నా రేష్మా, బిందు, మీనాక్షి
సుజీత్‌కుమార్
రోజూ 3-30, 6-30 9-30
జమరుడ్ హైదరాబాద్
శ్రీశాయి బొల్లారం
-ఫిల్మ్‌లోక్ రిలీజ్

సుధ-శాలిబండ
26, 27, 28 తారీఖులు
ఉదయం 11-30 గం
మొదటిసారి ఉదయం ఆటలు
బంగారు కుటుంబం
తా:-రామకృష్ణ, రాజశ్రీ, గుమ్మడి, రాజబాబు

13వ సంయుక్త వారం
నాగభూషణం సమర్పించు
శశి థియేటర్స్ (ప్రై) లిమిటెడ్
ప్రజా నాయకుడు
రోజూ 3 ఆటలు: 2-30 6-00 9-30
సెలెక్ట్ బొల్లారం
జగత్ సైదాబాద్
కృష్ణమహల్-నాగార్జునసాగర్

విజయవంతమైన 24వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30
విచిత్రబంధం
కమల్ హైదరాబాద్
రామేశ్వర్ మీర్జాలగూడ
నరసింహా-నాగార్జునసాగర్

దిగ్విజయమైన 26వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు: 3-00, 6-30, 9-30
నేడే చూడండి!
పాపం పసివాడు
సాగర్ ఆదిత్య హైదరాబాద్
అమర్ దిలకనగర్
కృష్ణ నల్గొండ

విజయవంతమైన 8వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
మనసున్న ప్రతి మనిషీ చూడవలసినచిత్రం!
ప్రతి మనసును మెల్కొలిపే చిత్రం!
కాలం మారింది
వెంకటేశ ఎయిర్‌కండిషన్డ్, హైదరాబాద్
చిత్రాణి సికింద్రాబాద్
నవీన్-కరీంనగర్
అశోక్-మహబూబ్‌నగర్

ప్రభాత్
ప్రత్యేకంగా ఉదయం ఆటలు
26, 27, 28 తేదీలలో
రోజూ ఉదయం 11-00 గంటలకు
తెనాలి రామకృష్ణ
(సర్టిఫికెట్ పిల్లలు) (తెలుగు)
తా: ఎ. నాగేశ్వరరావు, యన్ టి రామారావు, భానుమతి జమున
స్త్రీలకు పరిమిత ప్రత్యేక సౌకర్యంకలదు
60 పైసలు

సుధ
26, 27, 28 తారీఖులు
ఉదయం 11-30 గం
మొదటిసారి ఉదయం ఆటలు
బంగారు కుటుంబం
తా:-రామకృష్ణ, రాజశ్రీ, గుమ్మడి, రాజబాబు

Prabhat
రోజూ ఉదయం 11-30 గంటలకు
26 27 28 తేదీలలో
నేడే చూడండి.....సరికొత్త కథా
సమస్తపాపములను పరిహరించిమోక్షమును ప్రసాదించే "శ్రీమన్నారాయణ" మహామంత్రమును
చెంచులక్ష్మి
చిత్రముచూచి తెలుసుకొని తరించండి
శ్రీ మోహనాభిషేక్

సరికొత్త పింటు
నాగేశ్వరరావు, ఎస్.వి రంగారావు
గుమ్మడి, నాగభూషణం, అంజలి, రేలంగి

6వ సంయుక్త వారం
బాలభారతము
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
దీపక్ లక్ష్మి వరంగల్
అలంకార్ సుందర్ ఖమ్మం

8వ సంయుక్త వారం
ఇల్లు-ఇల్లాలు
ప్రభాత్-హైదరాబాద్
2-45 6-30 9-45
అంజలి-సికింద్రాబాద్
2-30 6-00, 9-30.

గమనిక:
ప్రభాత్‌లో రు 1-80 మరియు రు 1-30 తరగతులలో స్త్రీలకు ప్రత్యేక వసతి పరిమితం చేయబడినది

కాకతీయ వరంగల్
అంబే ఖమ్మం
సిటి లాయ్‌డూర్
రాధాకృష్ణ మహబూబ్‌నగర్
ఎలిడ్ పిక్చర్స్ రిలీజ్

పోలీసు కాల్పులలో
యు.పి. విద్యార్థి మృతి
లక్నో, డిసెంబర్ 26 (యు ఎన్.ఐ)
బొంగ్రా జిల్లా రాజిపూర్ వద్ద విద్యార్థి సమూహంపై నిన్న పోలీసు కాల్పులు జరపగా ఒక విద్యార్థి మరణించాడు. నాలుగు వందల మంది విద్యార్థులు పోలీసు స్టేషన్‌పై దాడి జరిపి ఆయుధాలు గుంజుకోవడానికి యత్నించగా కాల్పులు జరిపినట్టు అధికారులు పేర్కొన్నారు.

దీపక్
మొదటిసారిగా ఉదయం ఆటలలో
రోజూ ఉదయం 11-30 గంటలకు
"రంగేళి రాజా"
ఎ నాగేశ్వరరావు చంద్ర కాంచన

శాంతి
ఎయిర్ కూలు, హైదరాబాద్
26 27. 28 తేదీలలో
రోజూ ఉదయం 11-30 గంటలకు
ప్రేమించిచూడు
(తెలుగు)
తా॥ ఏ నాగేశ్వరరావు కాంచన, రాజశ్రీ జగ్గయ్య రేలంగి

కమల్-హైదరాబాద్
26 27, 28 తారీఖులు
ఉదయం 11-15 గంటలకు
భలే రంగడు
తా:- ఎ నాగేశ్వరరావు వాణిశ్రీ, విజయలలిత నాగభూషణం, గుమ్మడి, పద్మనాభం

ఆఖరు 3 రోజులు
మనోజ కుమార్స్
షోర్
(ఈసుమన్‌కలర్)
సంగీతం:
లక్ష్మీకాంత్ ప్యారేలాల్
3-00, 6-15, 9-30
రామకృష్ణ-70 ఎమ్ ఎమ్
(ఎయిర్ కండిషన్డ్) హైదరాబాద్

అప్సర-లాల్‌దర్వాజ
26, 27, 28 తారీఖులు
ఉదయం 11-30 గంటలకు
మనసు మాంగల్యం
తా: ఎ నాగేశ్వరరావు, జమున, జగ్గయ్య, అనిత, అంజలి, పద్మనాభం.

బాలాజి-ముషీరాబాద్
26 27, 29 తారీఖులు
ఉదయం 11-00 గం.
"కథానాయకురాలు"
తా: శోభన్‌బాబు, వాణిశ్రీ, నాగభూషణం.

బసంత్-హైదరాబాద్
మొదటిసారిగా ఉదయం ఆటలు
26, 27, 28 తేదీలలో
రోజూ ఉదయం 11-15 గంటలకు
రాజకోట రహస్యం
దర్శకత్వం: బి. విఠలాచార్య
ఎన్ టి రామారావు, దేవిక, సత్యనారాయణ, నాగయ్య

20వ సంయుక్త వారం
రామకృష్ణ ఎన్.ఎ.టి కంబైన్స్
కులగౌరవం
అప్సర-లాల్‌దర్వాజ
రోజూ 3 ఆటలు 2-30, 6-00, 9-30

మిశ్రమ ఆర్థిక విధానానికి స్వస్తి చెప్పాలని సోషలిస్ట్ ఫోరం సూచన

ముగింపు సమావేశంలో సారధ్య సంఘం సభ్యుల పేర్ల జాబితాపై గలభా

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (యు.ఎన్ ఐ)
కాంగ్రెస్ సోషలిస్టు ఫోరమ్ రెండు రోజుల సమావేశాల ముగింపు సమయంలో సారధ్య సంఘం సభ్యుల పేర్ల జాబితా విషయమై గలభా జరిగింది

అధ్యక్ష పదవికి శ్రీ అర్జున్ అరోరా పేరును శ్రీ అమృతనహాతా ప్రతిపాదించారు ఏకగ్రీవంగా సమావేశం ఆమోదించింది సారధ్య సంఘం సభ్యుల పేర్లు, కన్వీనర్ల పేర్ల విషయంలో పేచీ వచ్చింది

జాబితాపట సంతృప్తి చెందిన ఒరిస్సా సభ్యులు నినాదాలు చేసూ, వేదికపైకు తోసుకు వెళ్ళారు కొన్ని నిమిషాలలోనే సభాధ్యక్షుడిని చుట్టుముట్టి శ్రీ కె విరమునాథరెడ్డి ముగింపు ఉపన్యాసాన్ని ఆటంకపరిచారు.

ఇంతకుపూర్వం కమిటి ఉపాధ్యక్షుడైన శ్రీ శ్యామసుందర్ మైక్‌పద్దకువెళ్ళి ఫోరం కార్యక్రమాలలో గట్టిగా కృషిచేస్తున్న తననూ ఎందుకు కమిటీలోకి తీసుకోలేదనీ కాంగ్రెసేతరుడైన ఒకవ్యక్తిని ఎందుకు తీసుకున్నారనీ ప్రశ్నించారు. ఈ కాంగ్రెసేతరుడు డాక్టర్ హరేకృష్ణమహతాయే నాయకత్వంలో పనిచేసేవాడని కూడా ఆయన ఆరోపించారు

ఈ దశలో శ్రీ శశిభూషణ్ జోక్యం చేసుకొని తనను మాట్లాడనివ్వాలని శ్రీ మహాపాత్రాకు విజ్ఞప్తి చేసారు

"నాపేరు మీయడానికి ప్రయత్నించకండి మొత్తం జాబితాను తిరిగి వ్రాయవలసిందే"అని శ్రీ మహాపాత్రా గట్టిగా జవాబు చెప్పారు.

శ్రీ కన్నదాసన్ పేరును జాబితాలో చేర్చడంపట్ల అసంతృప్తి చెందిన తమిళనాడు సభ్యులుకూడా ఆక్షేపణలు తెలిపారు.

జాబితా పూర్తిలేదనీ, ఇంకా కొన్ని పేర్లు చేర్చవలసి ఉందనీ శ్రీ శశిభూషణ్ వారికి సమాధాన పరిచారు

"గుజరాతీ పత్రికలు ఈ సంఘటనను అవకాశంగా తీసికొని సోషలిస్టు ఫోరమ్‌ను తెగనాడగలవని శ్రీ నహతా సభ్యులను హెచ్చరించారు

మిశ్రమ ఆర్థిక విధానం పట వ్యతిరేకత

మిశ్రమ ఆర్థిక విధానంవల్ల దేశం సోషలిస్టు పథంలో పురోగమించడానికి అనుకూలంగా లేదు గనుక ఈ విధానాన్ని వెంటనే అంతమొందించాలని సమావేశం తీర్మానించినట్టు పి. టి ఐ. వార్తా సంస్థ తెలియజేస్తున్నది.

ముసాయిదా తీర్మానంలో మిశ్రమ ఆర్థిక విధానాన్ని మరికొంత కాలం కొనసాగించడానికి సుముఖత వ్యక్తం చేసారు.

కొన్ని నోట్ బెలామణీని రద్దు చెయ్యా

కరీంనగర్ నూలు మిల్లు కార్మికుల సమ్మెవిరమణ

కరీంనగర్, డిసెంబర్ 25
కార్మికమంత్రి శ్రీ అంజయ్య, జిల్లాకలెక్టర్ జిలానూలుమిల్లుల అధ్యక్షులు అయిన శ్రీ శ్రీనివాస్ ఇచ్చిన హామీలను పురస్కరించుకొని కోరికల సాధనకై అంతర్గామ్ నూలుమిలు కార్మికులు తమ చేస్తున్న సమ్మెను, నిరాహారదీక్షలను విరమించినట్టు జాతీయ టెక్స్‌టైల్ కార్మికుల సంఘం అంతర్గామ్ శాఖ ప్రధానకార్యదర్శి శ్రీ ఎ రఘుపాములు ఒక పత్రికాప్రకటనలో తెలియజేశారు. దీని విషయమై ఈ నెల 26వతేదీన కార్మికమంత్రి ఛాంబర్‌లో ఒప్పందం కుదుర్చుకుంటారని ఆయన తెలియజేశారు.

ఎ.ఐ.సి.సి. సభ్యులుగా దీక్షిత్, యాదవ్ ఎన్నిక

లక్నో, డిసెంబరు 26 (యు.ఎన్ ఐ)
ఎ ఐ సి సి సభ్యులుగా ఎన్నికైన 105మంది సభ్యులలోనూ కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ ఎ ఐ సి.సి ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్, పార్లమెంటు సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు శ్రీ జనార్దన్ రెడ్డి ఉన్నారని రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ సీతారామ్ కేసరి నేడిక్కడ చెప్పారు

మొత్తం 288మంది ఈ ఎన్నికలలో అభ్యర్థులుగా పాల్గొన్నారు

కేంద్ర విద్యామంత్రి శ్రీ నూరుల్ హసన్, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు శ్రీ తిలోక్ సింగ్ సయ్యద్ అలీఖాన్, కేంద్ర డిప్యూటి మంత్రి బాలగోవిందవర్మ ఎన్నికలలో ఓడిపోయినవారిలో ఉన్నారు

ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీకమలాపతి త్రిపాఠీ పదవి విరమణ చేసున్నయు పి సి సి అధ్యక్షురాలుశ్రీమతి రాజేంద్ర కుమారి, బాజపేయీ కేంద్ర హోంమంత్రి శ్రీ కె.సి. పంత్ కమ్యూనికేషన్ మంత్రి శ్రీ హేచ్.ఎన్ బహుగుణ కూడా ఎ. ఐ. సి.సి. సభ్యులుగా ఎన్నికైనారు.

ఉత్తరాది మఠాధిపతి సత్యప్రమోదతీర్థ స్వామి ఊరేగింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ డిసెంబర్ 26
ఉత్తరాది మఠాధిపతి శ్రీ సత్యప్రమోద తీర్థస్వామి పీఠాధిపత్యం వహించిన వార్షికోత్సవం సందర్భంగా నిన్న నగరంలో నాంపల్లినుండి బాగ్ లింగంపల్లివరకు స్వామివారిని ఊరేగింపుగా తీసుకువెళ్ళారు

ఊరేగింపు గమ్యస్థానం చేరిన మీదట, శ్రీయుతులు జయదాబాద్ పురాణిక్ శ్రీనివాసరావు కృష్ణారావుదేశాయ్, శాసనసభ్యుడు హెచ్ సత్యనారాయణ ప్రభృతులతో కూడిన సన్మాన సంఘం ఆధ్వర్యాన స్వామివారికి సన్మానం జరిపారు.

బాల యోగీశ్వర్ అరెస్టుకై ప్రధానికి విద్యార్థుల అభ్యర్థన

న్యూఢిల్లీ, డిసెంబర్ 26
దివ్యజ్యోతి మిషన్ అధినేత శ్రీ బాల యోగీశ్వర్‌నూ అతని అనుచరులనూ అరెస్టుచేయాలనికోరుతూ ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధివర్గం నిన్న ఉదాసి భవనం ముందు ప్రదర్శనలు జరిపారు.

బాల యోగీశ్వర్ ఆధిపత్యంలోని దివ్యజ్యోతి మిషన్ కార్యకలాపాలపై అన్వేషణ జరిపి కఠినచర్యలు తీసుకోవాలనికోరుతూ ప్రదర్శకులు ఊరేగింపుగా ప్రధానిగృహం వద్దకు వెళ్ళి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని మెమొరాండం సమర్పించారు

గత నవంబరు 7న శ్రీ బాలయోగీశ్వర్ న్యూయార్క్ నుండి 250 మంది విదేశీ శిష్యులతోసహా విమానంలో ఇక్కడి దిగినప్పుడు కస్టమ్స్ అధికారులు వారివద్ద 3 లక్షల విలువగల విదేశీ మారక ద్రవ్యాన్ని ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు

అక్బర్ కాలంనాటి అపూర్వ లిఖిత గ్రంథం

బొంబాయి, డిసెంబర్ 26
(యు. ఎన్ ఐ)
ఇక్కడి ప్రిన్స్‌వేల్స్ మ్యూజియంలో అక్బర్ కాలంనాటి అపూర్వ లిఖిత ప్రతిని చేర్చారు. ఈ లిఖిత గ్రంథం పేరు "అన్వరెసుహాయిలి" ఇది పంచతంత్రానికి పర్షియన్ అనువాదము. 95 పేజీల ఈ గ్రంథంలో 281 చిత్రాలు కూడా ఉన్నాయి.

వెటర్నరీ కాలేజీ హాస్టల్ భవనంపై తెలంగాణా పతాకావిష్కరణ

హైదరాబాద్ డిసెంబర్ 26
ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ వెటర్నరీ కాలేజివిద్యార్థులుసర్వసభ్య సమావేశమై తెలంగాణాకు వేరే వ్యవసాయ విశ్వవిద్యాలయంఏర్పాటుచేయాలనికోరుతూ తీర్మానించారు మృతుల పట్ల సంతాప సూచకంగా నల్ల జండాల దినం పాటు జరిపారు. 26 నాటి 'బంద్' విజయవంతం వారు బలపరిచారు

తెలంగాణా మంత్రులు రాజీనామా చేయాలని తెలంగాణా ప్రాంతంలోని ఆంధ్రులకై ప్రత్యేక విశ్వవిద్యాలయం ఏర్పాటు ప్రతిపాదనను స్వాగతించాలనీ, వారు కోరారు ఈ రెండు దశలో డాక్టర్ చెన్నారెడ్డి బాహాటంగా రంగంలో ప్రవేశించి ప్రజా ఉద్యమానికి అండగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు

28న భారత భూభౌతిక మండలి సమావేశం

హైదరాబాద్ డిసెంబర్ 26 ఎ.ఎన్ ఎన్)
భూభౌతిక విజ్ఞానాన్ని వ్యాపింప చేయడానికి 1968లో ఏర్పాటు చేయబడిన భారత భూభౌతిక మండలి ఈనెల 28వ తేదీన సాయంత్రం 5 గంటలకు నేషనల్ జియోఫిజికల్ రీసర్చి ఇన్‌స్టిట్యూట్‌లో వార్షిక సమావేశాన్ని జరుపుకుంటున్నది.

Printed by K. R. Pattabhiram B.A for the Proprietor of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad, Managing Editor & Publisher: K. R. Nandagopal M.B.B.S., Editor Gora Sastry.

నేడే చూడండి! నేడే చూడండి!!
పద్మశ్రీ పిక్చర్స్
కోడుకు కోడలు
శ్రీ జి.వి.వెంకటేశ్వర్లు
బసంత్ హైదరాబాద్
శ్యామ్ ఎయిర్‌కండిషన్డ్
అజంతా సికింద్రాబాద్
రోజూ 2-30, 6-00, 9-30
ముందుగా మీ సీట్లు రిజర్వు చేసుకోండి
బసంత్: ఉదయం 11-00 నుండి 1-00 గంట సాయంత్రం 5-00 నుండి 7-00 గంటల వరకు
శ్యామ్, అజంతా: ఆటవేళల్లో
చార్-వరంగల్
వెంకటలక్ష్మి-ఖమ్మం

విజయవంతమైన 13వ సంయుక్తవారం
త్రివేణి పిక్చర్స్
బడిపంతులు
స్కైలైన్ ఎయిర్‌కూల్ బషీర్‌బాగ్
రాజేశ్వర్ సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం.
మరియు
సరోజ్ వరంగల్
భారత్ కరీంనగర్
భాస్కర్ నల్గొండ
శ్రీనివాస్ రాయవరం

విజయవంతమైన 6వ సంయుక్త వారం
యంయస్.రెడ్డి
ఊరికి ఉపకారి
శాంతి-ఎయిర్‌కూల్, హైదరాబాద్
ప్యారడైజ్-ఎయిర్‌కూల్ సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30.
మరియు
రామా వరంగల్
ప్రభాత్ నిజామాబాద్
శ్రీనివాస్ ఖమ్మం
జవహర్ జగిత్యాల